నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి: 3 సంచిక: 194 శుక్రవారం, 08 నవంబర్, 2024 పేజీలు - 8 వెల : 3/-




## సీఎం రేవంత్ రెడ్డి బర్త్ డే షెడ్యూల్

- దయాత్ర రూట్ మ్యాప్ ఇదే..!
- దయం తన కుటుంబ సభ్యులతో కలిసి రేవంత్ రెడ్డి యాదాద్రి లక్ష్మీ నరసింహున్ని దర్శించుకుని
- ఆ తర్వాత ఆలయ అధికారులతో సమావేశం కానున్నారు.
- మధ్యాహ్నం మూసీ పరివాహక ప్రాంతాల్లో పాదయాత్ర చేయనున్నారు.



శుక్రవారం (నవంబర్ 08వ తేదీన) రోజున తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పుట్టిన రోజు. రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని.. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఆయన అభిమానులు.. రాష్ట్రవ్యాప్తంగా రకరకాల కార్యక్రమాలు చేపట్టారు. అయితే.. తన పుట్టినరోజు వేళ.. సీఎం రేవంత్ రెడ్డి షెడ్యూల్ ఏంటీ.. తన బర్త్‌డే రోజున ప్రారంభించనున్న పాదయాత్ర రూట్ మ్యాప్ ఏంటీ అన్న విషయాలను భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

## నాటు బాంబు, లక్ష్మీబాంబు కాదు..

- త్వరలో ఆటమ్ బాంబ్ పేలబోతోంది



- తప్పు చేసిన వారిని చట్టం వదిలిపెట్టదు.
- రూ.55 కోట్లు ఎక్కడికి వెళ్లాయో బయటపడతాయి.
- కేటీఆర్‌ను ఉద్దేశించి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

## 'హైడ్రా' కూల్చివేతలు మళ్లీ ప్రారంభం



హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాలు కూల్చివేసేందుకు హైడ్రా మరోసారి సిద్ధమవుతోంది. గత మూడు నెలల క్రితం నగరంలో కూల్చివేతలు చేపట్టిన హైడ్రా ప్రస్తుతం సైలెంట్ అయింది. హైకోర్టు నుంచి కొంత వ్యతిరేకత రావంటంతో పకడ్బందీగా కూల్చివేతలు చేపట్టాలని నిర్ణయం తీసుకుంది.

- మరో 50 మంది ఆక్రమణదారులకు నోటీసులు
- ఇప్పటికే ప్రభుత్వ స్థలాలు, రోడ్లు, పార్కులు కబ్జా చేసి నిర్మించిన 50 మందికి నోటీసులు అందించారు




భద్రాచలం రామయ్య

## భక్తులకు గుడ్‌న్యూస్

- ఇక నుంచి ఆన్‌లైన్‌లో అన్నప్రసాదం టికెట్లు
- ఆలయ ఈవో కీలక నిర్ణయం
- ఆన్‌లైన్ టికెటింగ్ విధానంలో భక్తులందరికీ అన్న ప్రసాదం అవకాశం కల్పించేలా ఆలయ ఈవో చర్యలు చేపట్టారు

## సెక్రటేరియట్‌కు వాస్తు దోషం




- 'బాహుబలి' గేటు శాశ్వత మూసివేత..?
- త్వరలోనే మూసివేయనున్న సర్కార్
- తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అనువుగా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.
- ప్రజాధనంతో కట్టిన గేటును మూసివేయటం ఏంటని ప్రశ్నిస్తున్నారు.

అత్యాధునిక హంగులతో తెలంగాణ సెక్రటేరియట్‌ను నిర్మించిన సంగతి తెలిసిందే. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సెక్రటేరియట్‌ను నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చారు. అయితే తెలంగాణ సెక్రటేరియట్‌లో వాస్తు దోషం ఉందని గత కొంత కాలంగా ప్రచారం జరుగుతోంది. అందుకు అనుగుణంగా ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి మార్పులు సూచించినట్లు తెలిసింది.

## సోదాల పేరుతో మహిళలు ఉన్న గదుల్లోకి వెళ్లడం తప్పు

- ఎన్నికల నేపథ్యంలో పాలక్కాడ్ హోటల్లో ఉంటున్న మహిళా కాంగ్రెస్ నేతలు
- హోటల్‌లోకి బ్యాగుతో వెళ్లిన కార్యకర్త... నల్లధనంగా అనుమానం
- హోటల్ గదిలోకి వెళ్లి సోదాలు నిర్వహించిన పోలీసులు





## జాకీల సాయంతో లేపిన అమ్మవారి ఆలయం

చెన్నై: పొన్నేరి సమీపం తిరేవేంగిడపురం గ్రామంలో కృష్ణన్ మారియమ్మన్ ఆలయం ఉంది. ఈ ఆలయంలో వినాయకుడు, ఆంజనేయుడు, దుర్గ, షణ్ముగ, కౌమారి, వైష్ణవి, మహేశ్వరి తదితర దేవతామూర్తులకు ప్రత్యేక సన్నిధులు నిర్మించారు. ఈ ఆలయంలో ప్రతి శుక్రవారం జరిగే పూజలకు భక్తులు పెద్దసంఖ్యలో వస్తుంటారు. ఆలయం సమీపంలోని రోడ్డును పునరుద్ధరించే ప్రతిసారి రోడ్డు ఎత్తు పెరుగుతోంది. దీంతో, ఆలయం రోడ్డు కంటే కిందకు వెళ్లింది.

## తల్లిని, చెల్లిని తిడుతుంటే జగన్ పౌరుషం ఏమైంది?

- సోషల్ మీడియా పోస్టులపై అనిత స్పందన
- వైసీపీ కార్యకర్తలు అసభ్యకర పోస్టులు పెడుతున్నారని ఆరోపణ
- జగన్ రక్తం మరగలేదేమో కానీ.. మా రక్తం మరుగుతోంది అంటూ ఫైర్



తెలంగాణలో పలువురు

## డీఎస్పీల బదిలీలు




## తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్ట్

- త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలి
- మంత్రి కోమటిరెడ్డి కీలక ఆదేశాలు
- ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా పచ్చా జెండా ఊపింది.
- త్వరితగతిన ఎయిర్‌పోర్టు నిర్మాణం పూర్తి చేయాలన్నారు.



## త్వరలో అకౌంట్లలోకి రూ.750 కోట్లు

- త్వరలోనే పంచాయతీ రాజ్ శాఖ నిధులు విడుదల చేస్తామని తెలిపారు
- గ్రామ పంచాయతీలకు రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు రాబోతున్నట్లు చెప్పారు.
- ఏ పంచాయతీకి వచ్చిన నిధులను ఆ పంచాయతీ అభివృద్ధికే వినియోగించాలని సూచించారు.



# కులగణన పేరుతో కాంగ్రెస్ పార్టీ మరో మోసం: సి జి ఆర్

- ప్రజల వ్యక్తిగత ఆస్తుల ఇతర విషయాల్లో జోక్యం
- పొంతనలేని ప్రశ్నలతో సర్వే..
- సరైన మార్గంలో సర్వేను నిర్వహించండి సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పార్టీ నాయకుల కార్యకర్తలతో మీడియా సమావేశం



గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: కులగణన పేరుతో కాంగ్రెస్ పార్టీ మరోసారి ప్రజలను భారీ మోసం చేస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన పేరుతో నిర్వహిస్తున్న సర్వే పై స్పందిస్తూ.. గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. కులగణన పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మరోసారి భారీ మోసానికి గురి చేస్తుందని అన్నారు. కులగణన సర్వేలో భాగంగా ప్రజల వ్యక్తిగత విషయాలను అడగడం.. ఆస్తులకు సంబంధించిన విషయాలను అడగడం.. ఇతర విషయాలను అడగడం.. ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పార్టీ అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నప్పటికీ నేటి వరకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడమే కాకపోగా.. ప్రజల వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకుంటూ ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నేటి వరకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలే కొనసాగుతున్నాయని అన్నారు. ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కులగణన పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ పొంతన లేని ప్రశ్నాపత్రాన్ని తయారు చేశారని అన్నారు.

కేవలం కులాలు.. వాటికి సంబంధించిన ప్రశ్నలను మాత్రమే అడిగే విధంగా సర్వే నిర్వహించాలని.. బీసీలతో పాటు ఎస్సీ ఎస్టీలకు కూడా సర్వే నిర్వహించి అన్ని కులాల గణనీయాలకు అనుగుణంగా స్థానిక ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, మొగులయ్య, ఆకుల సత్యనారాయణ,బండాల భాస్కర్ ,సంజీవరెడ్డి ,వెంకట్రామిరెడ్డి, మంద భాస్కర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, అంబర్పేట మహిపాల్ రెడ్డి, సూర్యనారాయణ ,సుధాకర్ రెడ్డి , అయూబ్, ఎండి గౌస్, మేకల రవి ,బీరప్ప ,రాజు ,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రామచంద్రపురం పోలీస్ స్టేషన్ సందర్శించిన డీసీపీ



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రపురం పోలీస్ స్టేషన్ను గురువారం డాక్టర్ జి వినీత్ ఐపిఎస్, డీసీపీ మాదాపూర్ జోన్ ను ఆకస్మికంగా సందర్శించారు. స్టేషన్ నిర్వహణకు సంబంధించిన అన్ని రికార్డులను, శాంతిభద్రతల పరిరక్షణ, రౌడీలు, అనుమానితులను తనిఖీ చేయడంలో సూచనలు ఇచ్చారు. నేరాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సబ్బంది, తదితరులు ఉన్నారు.

# బొల్లారం ఓల్డ్ విలేజ్ లో చట్ పూజలో పాల్గొన్న బాల్ రెడ్డి,



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ పరిధిలో గల ఓల్డ్ విలేజ్ లో చట్ పూజా కార్యక్రమంలో గురువారం జిన్నారం మాజీ జడ్పీటిసి కొలను బాల్ రెడ్డి, బొల్లారం సిఐ గంగాధర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కిరణ్ కుమార్ రెడ్డి, సంధ్య జైపాల్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, బాలమణి రత్నం, ఆనంద్ కృష్ణారెడ్డి, కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జిన్నారంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: జిన్నారంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ మాధురి గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. ధాన్యం కొనుగోలు జరుగుతున్న తీరును చూశారు. రైతులు నేరుగా తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని సూచించారు. దళారులను నమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# ఉత్తరాది పండుగలకు పెద్దపీట



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: ఉత్తరాది ప్రజలు చేసుకునే పండగలకు పెద్దపీట వేస్తామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కౌన్సిలర్ చంద్రారెడ్డి అన్నారు. బొల్లారం పట్టణంలో ఒరిస్సా, బీహార్ మహిళల ఆధ్వర్యంలో ఛట్ పూజా కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. ఆయన ఈ కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అన్ని పండుగలు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుకుంటున్నారని పేర్కొన్నారు.

# 50 లక్షల రూపాయల సొంత నిధులతో సూర్య భగవాన్ దేవాలయం నిర్మాణం

## ఎంఎల్ఏ గూడెం మహిపాల్ రెడ్డి ఛట్ పూజ ఉపవాస దీక్ష ప్రారంభం





పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: ఉత్తర భారతీయులు అత్యంత ప్రతిష్టాత్మకంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఛట్ పూజ పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్ట పైన ఏర్పాటు చేసిన ఛట్ పూజ ఉపవాస దీక్షలను ప్రారంభించిన పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పటాన్చెరు నియోజకవర్గంలో వివిధ రాష్ట్రాల చెందిన ఉత్తర భారతీయులు అత్యధిక సంఖ్యలో నివసిస్తున్నారని తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు.. సాకి చెరువు కట్ట పైన 50 లక్షల రూపాయల సొంత నిధులతో సూర్య భగవానుని దేవాలయం నిర్మాణానికి శుక్రవారం ఉదయం 07:00 గంటలకు భూమి పూజ నిర్వహించబోతున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు అఫ్జల్, ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణలో కొత్త ఎయిర్పోర్ట్

తెలంగాణలో ప్రస్తుతం హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్పోర్టు మాత్రమే అందుబాటులో ఉంది. రాష్ట్రంలో రెండో విమానాశ్రయ నిర్మాణానికి ఎప్పట్నుంచో ప్రయత్నాలు సాగిస్తుండగా.. ఎట్టకేలకు మార్గం సుగమమైంది. వరంగల్ శివారులోని మామునూరులో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో కొత్త విమానాశ్రయం అందుబాటులోకి రాబోతుంది. ఎయిర్పోర్టు నిర్మాణానికి ఉన్న అవరోధాలు పరిష్కారం కావటంతో విమానాశ్రయం నిర్మించేందుకు ఎయిర్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (%ూూ×%) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ కొత్త ఎయిర్పోర్టును సొంతంగానే నిర్మించాలని ఏఏఐ నిర్ణయించగా.. అనుమతులు, ఇతర అధికారిక ప్రక్రియను ఆరునెలల్లో పూర్తి చేసి టెండర్లు ఆహ్వానించేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో మామునూరు విమానాశ్రయం పనులపై తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎయిర్పోర్టు నిర్మాణం వేగవంతం చేసి త్వరతిగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సెక్రటేరియట్లో మామునూరు విమానాశ్రయంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. తాత్కాలిక ఏర్పాట్ల కంటే భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఎయిర్పోర్టు నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి 15 రోజులకు ఓసారి ఎయిర్పోర్టు పనుల పురోగతిపై సమీక్ష నిర్వహిస్తానని చెప్పారు. ఈ కొత్త ఎయిర్పోర్టును ఉడాన్ పథకంతో కనెక్ట్ చేసి ఇతర పెద్ద పట్టణాలకు రాకపోకలకు అనువుగా మార్చాలని సూచించారు. వరంగల్లో రామప్ప, భద్రకాళి, వెయ్యి స్థంబాల ఆలయాలు ఉన్నాయన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. వాటితో పాటు కాకతీయ కట్టడాలు, టెక్స్టైల్ పార్క్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఇలా వీటన్నింటి అవసరాలకు అనువుగా మామునూరు కొత్త ఎయిర్పోర్టు నిర్మాణం ఉండాలన్నారు. త్వరలోనే తాను ఎయిర్పోర్టు పనులను పరిశీలిస్తానని చెప్పారు. కాగా.. మమూనూరు కొత్త విమానాశ్రయానికి 1000 ఎకరాల భూమి అవసరం ఉంటుంది. నిజాం కాలం నాటి పాత విమానాశ్రయానికి చెందిన 696 ఎకరాలు ప్రస్తుతం ఏఏఐ అధీనంలో ఉన్నాయి. మిగతా భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించాల్సి ఉంది. ఎయిర్పోర్టు నిర్మించేందుకు రూ. 800 కోట్లు ఖర్చవుతాయని అంచనా వేస్తుండగా... త్వరలో ఏఏఐ డీపీఆర్ సిద్ధం చేయనుంది.

# కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

**– పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..**

**– మయూరి నగర్, శ్రీ సాయి నగర్ కాలనీలలో 61.50 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**



రామచంద్రపురం,వాస్తవ తెలంగాణ న్యూస్: డివిజన్ల పరిధిలోని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మయూరి నగర్, శ్రీ సాయి నగర్ కాలనీలలో 61.50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్ల పనులకు స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్ తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిహెచ్ఎంసి పరిధిలోని మూడు డివిజన్ల పరిధిలో సిసి రోడ్లు, యుజిడిల నిర్మాణానికి ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తున్నాయని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐలేష్ యాదవ్, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# త్వరలో అకౌంట్లలోకి రూ.750 కోట్లు

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్, సర్పంచ్ల సంఘాల ప్రతినిధులతో డిప్యూటీ సీఎం, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఇవాళ (గురువారం) సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ శాఖ నిధులపై వారందరికీ శుభవార్త తెలిపారు. త్వరలోనే పంచాయతీల ఖాతాలకు నిధులు విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. పంచాయతీల కోసం రూ.750 కోట్లు.. 15వ ఆర్థిక సంఘం నిధుల కింద విడుదల కాబోతున్నాయని వివరించారు. ఈ క్రమంలోనే గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం లాగా.. తమ ప్రభుత్వంలో పంచాయతీల నిధులను దారి మళ్లించే పరిస్థితి లేదని తేల్చి చెప్పారు. 15వ ఆర్థిక సంఘం నిధుల్లో భాగంగా ఏ పంచాయతీకి కేటాయించిన నిధులను ఆ పంచాయతీని అభివృద్ధి చేసేందుకు ఉపయోగించాలని పవన్ కళ్యాణ్.. ఈ సందర్భంగా సూచించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ హయాంలో పంచాయతీల నిధులను మళ్లించినట్లు.. కూటమి ప్రభుత్వం అలా చేయదని స్పష్టం చేశారు. గ్రామీణ వ్యవస్థ బలోపేతానికి తెలుగుదేశం జనసేన బీజేపీ కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని వెల్లడించారు. వెదురు, బయో డీజిల్ మొక్కల పెంపకంతో గ్రామ పంచాయతీల ఆదాయం పెరుగుతుందని పవన్ కళ్యాణ్ వివరించారు.ఇక రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ 24 గంటల పాటు తాగు నీటిని సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జల్ జీవన్ మిషన్ పనులు జరుగుతున్నాయని డిప్యూటీ సీఎం వెల్లడించారు. పల్లె పండుగ పనుల నాణ్యతను సర్పంచులే పర్యవేక్షించుకోవాలని ఈ సందర్భంగా ఆదేశాలు జారీ చేశారు. కూటమి సర్కార్ మొండి ప్రభుత్వం కాదని.. సమస్యలను సానుకూలంగా వినే ప్రభుత్వం అని పవన్ కళ్యాణ్ తెలిపారు.

పంచాయతీల సమస్యలను తెలుసుకునేందుకు ప్రతి నెలా సమావేశం నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారందరికీ పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. సర్పంచ్లు ఇచ్చిన 16 డిమాండ్లలో కీలకమైన వాటిని గుర్తించి వాటిని పూర్తి చేసినట్లు పవన్ తెలిపారు. కేరళలో పనిచేస్తున్న ఐఏఎస్ అధికారి కృష్ణతేజను డిప్యూటేషన్ మీద ఆంధ్రప్రదేశ్కు తీసుకువచ్చామని.. ఆయన సహకారం వల్లే ప్రస్తుతం గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసి వాటిని అమలు చేస్తున్నామని వివరించారు. తన పేషీలో ప్రజలకు మేలు చేద్దామనే ఆకాంక్ష ఉన్న అధికారులు ఉండటం తన అదృష్టమని పవన్ కళ్యాణ్ చెప్పారు. ఎంపీ ల్యాడ్స్ నిధుల ద్వారా కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 2014 నుంచి 2019 వరకు చేసిన పనులకు.. గత ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదని.. వాటిని విడుదల చేసేందుకు కేబినెట్లో చర్చించినట్లు చెప్పారు.

పంచాయతీలకు నిధులు ఎక్కువ కావాలని.. అవి స్వయం పోషక పంచాయతీలుగా ఎదగాలని పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు. ఆయా అంశాలను ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ దృష్టికి తాను తీసుకువెళ్తానని వారికి పవన్ చెప్పారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా గ్రామీణాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను పూర్తిగా బలోపేతం చేసేలా సీఎం చంద్రబాబు నాయకత్వంలో తాము పని చేస్తున్నట్లు పవన్ కళ్యాణ్ వివరించారు.

# సోదాల పేరుతో మహిళలు ఉన్న గదుల్లోకి వెళ్లడం తప్పు

సోదాల పేరుతో పార్టీకి చెందిన మహిళా నేతలు ఉన్న గదుల్లోకి పోలీసులు ప్రవేశించడం సరికాదని ఏఐసీసీ అగ్రనాయకురాలు, వయనాడ్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ప్రియాంక గాంధీ అన్నారు. కేరళలోని వయనాడ్, పాలక్కాడ్ నియోజకవర్గాల్లో మరికొన్ని రోజుల్లో ఉపఎన్నికలు జరగనున్నాయి. దీంతో పలువురు కాంగ్రెస్ మహిళా నేతలు పాలక్కాడ్లో ఉంటున్నారు. ఓ కాంగ్రెస్ కార్యకర్త బ్యాగ్తో లోనికి వెళ్లారు. ఇది సీసీటీవీలో రికార్డ్ అయింది. నల్లధనాన్ని తీసుకువెళుతున్నారనే అనుమానాలు వచ్చాయి. దీంతో ఈ వ్యవహారంపై విచారణ జరపాలంటూ కేరళ ప్రభుత్వం పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో పోలీసులు హోటల్కు వెళ్లి... సోదాలు నిర్వహించారు. ఈ ఘటనపై ప్రియాంక గాంధీ స్పందించారు. సోదాల పేరుతో అర్ధరాత్రి సమయంలో మహిళలు ఉన్న గదుల్లోకి పోలీసులు వెళ్లడం తప్పు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసు యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. మరోవైపు, హోటల్ నుంచి నల్లధనం తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తోందని బీజేపీ ఆరోపణలు గుప్పిస్తోంది.

## గాయత్రి కాలనీలో పార్కు స్థలం కబ్జా

**– గాయత్రి కాలనీవాసులు**




పటాన్చెరు ప్రతినిధి సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండల పరిధిలోని ముత్తంగి గ్రామంలో గాయత్రి కాలనీ అసోసియేషన్ సభ్యులు పాత్రికేయ సమావేశం నిర్వహించారు,2007 సంవత్సరంలో ప్లాట్లు కొనుగోలు చేసి ఇల్లు కట్టుకొన్నామని ఈ లేఅవుట్‌లోనున్న 1500 గజాల పార్కు స్థలాన్ని కొందరు అక్రమార్కులు కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు ముత్తంగి గ్రామపంచాయతీ ఈవో దయానంద్ కు పటాన్‌చెరు ఎంపీడీవోకు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసామని తెలిపారు.కబ్జా కార్యక్రమానికి కొంత విరామం ఇచ్చిన అక్రమార్కులు ఇటీవల పార్కు స్థలంలో కోర్టు ఆర్డర్ ఉందని బోర్డులు పాతి పార్కు స్థలాన్ని హస్తగతం చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్కు స్థలాన్ని అక్రమార్కుల చెర నుండి విడిపించకపోతే కాలనీలో పిల్లలు ఆడుకోవడానికి పార్కు లేకుండా పోతుందని పండుగల సమయంలో కాలనీ వాసులంతా ఒక దగ్గర కలిసి వేడుకలు నిర్వహించుకునే అవకాశం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు ముత్తంగి గ్రామము తెల్లాపూర్ మున్సిపాలిటీలో చేరినందున మున్సిపల్ కమిషనర్ చొరవ తీసుకొని పార్కు స్థలాన్ని కబ్జా కోరల నుండి విడిపించాలని కోరారు.

## మాదిగలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పొట్ట మురళి మాదిగ



నవంబర్ 7 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్లగొండ ఎమ్మార్పీఎస్– టి ఎస్ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్సీ వర్గీకరణ గురించి సుప్రీంకోర్టు ఇచ్చిన టి వి. తీర్పును తెలంగాణ రాష్ట్రం స్వాగతిస్తుందని మాయ మాటలు చెప్పి ఇప్పటివరకు వర్గీకరణ గురించి ఉత్తర్వులు జారీ చేయకపోవడం సిగ్గుచేటు అదే విధంగా నిన్నమన్న జరిగిన ప్రభుత్వ ఉద్యోగాలలో జీవో 55 ప్రకారం ఉద్యోగాలు ఇవ్వకుండా రేవంత్ రెడ్డి కొత్త జీవో 29 ప్రకారం ఉద్యోగాలను ఇవ్వడం ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీలకు అన్యాయం జరిగిందని రిజర్వేషన్ ప్రకారం మాదిగలకు రావలసిన ఉద్యోగాలు రాకుండ మాదిగ జాతికి అన్యాయం చేయడం జరిగింది అని పొట్ట మురళి మాదిగ ఎం ఆర్ పి ఎస్– టీఎస్ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు తెలియజేయడం జరిగింది వర్గీకరణ విషయంలో ఇంకా ఆలస్యం చేస్తే నా జాతి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాల్సి వస్తుంది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అందుగుల సైదులు మాదిగ చందంపేట మండల అధ్యక్షులు కొమ్ము ఉదయ్ దేవరకొండ మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు తరి గోవర్ధన్ దర్శనం శివ ఎర్ర విజయ్ చాట్లా ప్రశాంత్ రత్నయ్య లక్ష్మణ్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణను సన్మానించిన ప్రముఖ న్యాయవాది రామకృష్ణ...



తల్లాడ నవంబర్ 07, బహుజన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, మరియు స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు మోదుగు బాలకృష్ణను ఖమ్మం జిల్లా కోర్ట్ ప్రముఖ సీనియర్ న్యాయవాది,ఎస్బిఐ లైఫ్ అడ్వైజర్ ఉబ్బన రామకృష్ణ సన్మానించారు. గురువారం ఖమ్మంలోని ఆయన నివాసంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు సేవా కార్యక్రమాలు చేపడుతున్న బాలకృష్ణను ఆయన ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. మున్ముందు విస్తృతంగా సేవ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు చేరువ కావాలని సూచించారు, అంతేకాకుండా పలు స్వచ్ఛంద సేవ సంస్థలకు ఆదర్శంగా నిలవాలని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం జ్ఞాపికను బహుకరించి,డైరీని అందించారు. ఈ కార్యక్రమంలో బహుజన సేవా సంస్థ సభ్యులు,ప్రముఖ తెలుగు దినపత్రిక పాత్రికేయులు బోనాసి శ్రీనివాసరావు, గణేష్ తదితరులు ఉన్నారు...

## మర్యాద పూర్వకంగా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం ని కలిసిన మణుగూరు నూతన మున్సిపల్ కమిషనర్ యాదగిరి గౌడ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో న్యూస్ నవంబర్ 7. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే నివాసం నందు పినపాక ఎమ్మెల్యే పాయం ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందజేసి నూతన బాధ్యతలు చేపట్టిన మణుగూరు నూతన మున్సిపల్ కమిషనర్ యాదగిరి గౌడ్ ఈ యొక్క కార్యక్రమానికి మణుగూరు మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ గోరంట్ల కనకయ్య పాల్వంచ రాములు గుడిపూడి కోటేశ్వరరావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా కొండబత్తిని జగదీశ్వర్



నర్సింహులపేట,నవంబర్07 తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రానికి చెందిన కొండబత్తిని జగదీశ్వర్ ఎంపికైనట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల వెంకన్న గురువారం తెలిపారు.గత కొంత కాలంగా సంఘం అభ్యున్నతికి కృషి చేస్తూ పద్మశాలీల హక్కుల, సాధనకు కృషి చేస్తున్న ఆయనకు తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించిందని అన్నారు.ఈ సందర్భంగా కొండబత్తిని జగదీశ్వర్ మాట్లాడుతూ ఆయన ఎంపికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు వల్లకంటి రాజ్ కుమార్,జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న,జిల్లా ప్రధాన కార్యదర్శి అలువాల రామక్రిష్ణ,కోశాధికారి పెండెం రమేష్ లతో పాటు మహబూబాబాద్ జిల్లా పద్మశాలి ప్రతినిధులకు,కులస్తులకు ప్రత్యేక కృత్ఞతలు తెలిపారు.ఇకపై రాష్ట్ర స్థాయిలో పద్మశాలి సంఘం అభ్యున్నతికి కృషి చేస్తాననీ తెలిపారు.

## నేడు కేసి తండా గ్రామంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం.

**– ఏఈ చక్రపాణి.**



మహేశ్వరం, నవంబర్ 7: నేడు కే.సి తండా గ్రామంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏ ఈ చక్రపాణి ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కేసి తండా అగ్రికల్చర్ ఫీడర్ లో చెట్ల కొమ్మల మరమ్మతులలో భాగంగా కేసి తండ గ్రామంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఆ గ్రామ ప్రజలు విద్యుత్ అధికారులకు సహకరించగలరని ఆయన ఒక ప్రకటనలో కోరారు. మండల పరిధిలోని ఉన్న ఆయా గ్రామాల ప్రజలకు నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## బస్వాపురంలో బహుజన సేవా సమితి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ..



తల్లాడ నవంబర్ 07, తల్లాడ మండలంలోని బస్వాపురం గ్రామంల బహుజన సవా సమితి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ చేతుల మీదుగా అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను సంపాదించిన దాంట్లో కొంత పేదలకు దానం చేయాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. పేద కుటుంబం నుంచి వచ్చిన నాకు బాధలు తెలుసని,చలికాలం కావడంతో వృద్ధులకు వీటిని పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పగడాల లచ్చిరెడ్డి, కుర్నవల్లి కాంగ్రెస్ నాయకులు గంటల వెంకటాచారి,గ్రామ మాజీ సర్పంచ్ వెంకటమైబు, శీలం కృష్ణారెడ్డి,గ్రామ సెక్రెటరీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు....

## కరెంటు కొరత లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందించండి.

**– మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.**



మహేశ్వరం నవంబర్ 7: మండల ప్రజలకు కరంటు కొరత లకుండా నాణ్యమైన విద్యుత్ ను అందించాలని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం తుక్కుగూడ లోని కెఎల్ఆర్ కార్యాలయంలో విద్యుత్ అధికారులు నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల ప్రజలకు విద్యుత్ కష్టాలు లేకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజల ఇబ్బందుల దృష్ట్యా విద్యుత్ సామాగ్రి కోసం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తో మాట్లాడి సామాగ్రి కోసం అన్ని ఏర్పాట్లు చేస్తానని ఈ సందర్భంగా ఆయన విద్యుత్ అధికారులకు హామీ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కరెంటు కష్టాలు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ గోపాలకృష్ణ, ఏ డి ఈ శంకర్, సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీరామ్ మోహన్, మహేశ్వరం, కందుకూరు విద్యుత్ ఏఈలు చక్రపాణి, వేణుగోపాల్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు కొత్తూరు కొత్తగూడెం గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం.

**– ఏఈ వేణుగోపాల్ రెడ్డి.**

మహేశ్వరం, నవంబర్ 7: నేడు కందుకూరు మండల పరిధిలోని కొత్తూరు, కొత్తగూడెం గ్రామాలలో విద్యుత్ మరమ్మతులలో భాగంగా కరెంటు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. లేమూరు టౌన్ ఫీడర్, నిషిత కాలేజ్ విజయకృష్ణ మిర్చి ఫ్యాక్టరీ ఫీడర్ మరమ్మత్తులలో భాగంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఆయా గ్రామాల ప్రజలు విద్యుత్ అధికారులకు సహకరించగలరని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## తెలంగాణ చేనేత ఐక్యవేదిక జిల్లా ప్రచార కార్యదర్శిగా వెన్నం రమేష్ నియామకం



ధర్మారం – నవంబర్,07 ( తెలంగాణ చేనేత ఐక్యవేదిక పెద్దపల్లి జిల్లా ప్రచార కార్యదర్శిగా దొంగతుర్తి గ్రామానికి చెందిన వెన్నం రవేష్ ను నియమించినట్లు తెలంగాణ చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు అడెపు శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వెన్నం రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియమించినందుకు పద్మశాలి జాతి చైతన్య కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్, జిల్లా అధ్యక్షులు అడెపు శంకర్, నాయకులకు .మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా సాగంటి కొండయ్య నియామకం



ధర్మారం– నవంబర్ , 07 :బిసి సంక్షేమ సంఘం ధర్మారం మండల అధ్యక్షులుగా ఖిలావనపర్తి గ్రామానికి చెందిన సాగంటి కొండయ్య, తండ్రి నర్సయ్య ముదిరాజ్ ను నియమించినట్లు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నల్ల వెల్లి శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ నియామక పత్రం ఈ రోజు నుండి అమల్లోకి వస్తుంది. ఈ సందర్భంగా సాగంటి కొండయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియమించినందుకు బిసీల సంక్షేమం కొరకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన కరీంనగర్ ఉమ్మడి జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎన్నం ప్రకాష్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఓరుగంటి భార్గవరామ్,పెద్దపల్లి జిల్లా బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కొమ్మ స్వామి, మిత్రులు ముత్యాల విరస్వామి,సాగంటి నర్సయ్య, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు

## ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో సిసి ఐ పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి.

- సీసీఐ తేమ శాతం నిబంధనలు ఎత్తివేయాలి.
- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా.
- పత్తి రైతులకు కనీస మద్దతు ధర రైతులకు లభించే విధంగా వ్యవసాయ మంత్రి తుమ్మల కృషి చేయాలి.
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్.



ఖమ్మం నవంబర్ 7 ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో సిసిఐ పత్తి కొనుగోలు ఏర్పాటు చేయాలని, ఈ నామ్ పేరుతో జండా పాట లేకుండా పత్తి కొనుగోలుతో రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, సీసీఐ కామ శాతం నిబంధనలు సవరించి రైతులు దగ్గర పత్తి కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం పత్తి మార్కెట్లో కొనుగోలు జరుగుతున్న తీరును రైతుల నుంచి తెలుసుకున్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా నిర్వహించారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్, రాష్ట్ర కమిటీ సభ్యులు నున్న నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ, ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేసిన అరకొర మద్దతు ధర క్వింటాలకు రూ 7521 కూడా లభించే పరిస్థితి లేదని అన్నారు. 6700 నుంచి 5000 లోపు పత్తి కొనుగోలు ఖమ్మం మార్కెట్లో జరుగుతుంది అని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ కామ శాతం నిబంధనలు పత్తి రైతులకు తీవ్ర నష్టం చేస్తున్నాయని తేమశాతం నిబంధనలు సవరించి రైతులు దగ్గర పత్తి కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు సమయములో నిర్ణయం చేసిన ధర కూడా పత్తి కాటాలు సమయముకు కోత పెట్టి రైతులు నష్టం చేయటం పై వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవసాయ సీజన్లో అధిక వర్షాలు తెగుళ్లమూలంగా పత్తి దిగుబడి సగానికి కంటే తగ్గిపోయిందని అరకొరగా పండిన పత్తి అమ్మకంలో రైతులు నష్టపోతున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి రైతులకు మద్దతు ధర అందించే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దినేని రమేష్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రం, జిల్లా కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు,తాళ్లపల్లి కృష్ణ, సేలం నరసింహారావు, ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా నాయకులు వాసిరెడ్డి ప్రసాద్, షేక్ మేరా, సుదర్శన్ రెడ్డి, చెరుకుమల్లి కుటుంబరావు, కొల్లేటి ఉపేందర్, బోడేపూడి వీరభద్రం, పాపినేని రామ్ నరసయ్య, బండారు యాకయ్య, హిమాం తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న నోరు అదుపులో పెట్టుకోవాలి

**– వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ విభాగం అధ్యక్షులు**

**– కొంకి రమేష్**



గోపాల్ పేట వంబర్ (7): కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ ఆర్టీఐ విభాగం అధ్యక్షులు కొంకి రమేష్ అన్నారు. బీసీ ముసుగులో కాంగ్రెస్ పార్టీ నాయకులను నోటికి వచ్చినట్లు మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం మా నాయకులు ఎన్నో కుట్రలను కుతంత్రాలను ఎదుర్కొని అక్రమ కేసులకు లొంగకుండా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెస్తే అదే కాంగ్రెస్ పార్టీ భీఫామ్ తో ఎమ్మెల్సీగా గెలిచిన నీవు తల్లి పాలు తాగి రొమ్మును తన్నినట్టుగా నీ వ్యవహారశైలి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కులగనన చేపట్టింది యావత్ తెలంగాణ బీసీ, ఎస్సి, ఎస్టీ సమాజం బాగుకోసమని నీకోసం కాదని అన్నారు. కులగనన జరిగితే మొదట నాకే మేలు జరగలానే నీ కుట్ర తెలంగాణ సమాజం గమనిస్తుందన్నారు. గతంలో కేసులకు భయపడి పార్టీలు మారిన చరిత్ర నీదని నీవు మా నాయకుల గురించి ఏదో నోరు పెద్దగా చేసి మాట్లాడితే ఎవరు భయపడరు కాంగ్రెస్ పార్టీ నీలాంటి ఎందరో పిచ్చి మల్లన్నలను చూసింది కానీ ఎగసిపడకు నోరు అదుపులో పెట్టుకో నీకు మా నాయకులను విమర్శించే నైతిక అర్హత కూడ లేదని తెలియజేస్తున్నాము.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు ..

**– పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**– సన్నవడ్లకు రూ. 500 బోనస్ చెల్లిస్తాం**



పెద్దపల్లి – నవంబర్, 07 రైతులు దళారులను నమ్మి మోసపొవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలొ ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.పెద్దపల్లి మండలం పెద్దకల్వల, పెద్దబొంకూర్, కొత్తపల్లి, మూలసాల, బొజన్నపేట, హనుమంతునిపేట, మారేడుగొండ, గుర్రంపల్లి,ముత్తారం గ్రామాల్లో సింగిల్ విండో, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ..రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని మద్దతు ధర పొందాలని తెలిపారు. సన్నవడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని, ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. ధాన్యంలో తరుగు పేరుతో కోతలు లేకుండా చివరి గింజవరకు ధాన్యం కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో రైతులకు డబ్బులు చెల్లించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ అసత్య ప్రచారాలు నమ్మవద్దని రైతులను కోరారు. ప్రభుత్వం ప్రకటించిన మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు చూసుకోవాలని తెలిపారు. రైతుకు అండగా ఉంటానని, ఏ చిన్న సమస్య తలెత్తినా ఫోన్ చెస్తే స్పందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాల్లో పెద్దపల్లి మార్కెట్ ఛైర్మన్ ఈర్ల స్వరూప, సింగిల్ విండో చైర్మన్ మాదిరెడ్డి నర్సింహ రెడ్డి,విండో సిఈఓలు మదన్ మోహన్, సురేష్, డైరెక్టర్లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## విపత్కర పరిస్థితుల్లో ధైర్యంగా ఉండాలి..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**– రామగుండం వైద్య కళాశాలలో నిర్వహించిన వైట్ కోట్ సేర్మనీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి– నవంబర్ ,07 వైద్యవృత్తిని ఎంచుకున్న విద్యార్థులు ఎటువంటి విపత్కర పరిస్థితిలోనైనా ధైర్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారంహొ రామగుండంలోని సింగరేణి వైద్య కళాశాలలో నిర్వహించిన వైట్ కోట్ సేర్మనీలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వైద్యులుగా ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా నిర్దేశించుకున్న లక్ష్యాలను వైట్ కోట్ సేర్మనీ గుర్తు చేస్తుందని కలెక్టర్ తెలిపారు.హొ గత 2.5 సంవత్సరాలుగా మీరు చేసిన కృషి ఫలితంగా ఈ రోజు వైట్ కోట్ సర్మనీ లో పాల్గొంటున్నారని, ఇక్కడ విద్యార్థులు వివిధ ప్రాంతాలు, సామాజిక ఆర్థిక పరిస్థితుల నుంచి వచ్చిన వారు ఉన్నారని, ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన కృషి ఉందని అన్నారు. సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ గత 3 సంవత్సరాలుగా ఉన్నతమైన సేవలు అందిస్తుందని, విద్యార్థులకు మెరుగైన సేవలు అందిస్తూ రాష్ట్రంలోనే అత్యుత్తమ వైద్య కళాశాల గాహొ తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తున్నారని అన్నారు.హొ రాబోయే 4,5 సంవత్సరాలు మీ జీవితంలో చాలా కీలకం కాబోతుందని, అనేక సార్లు నిరుత్సాహపడే పరిస్థితులు రావచ్చని, ఒత్తిడి పెరగవచ్చని, ఎటువంటి పరిస్థితుల్లోనూ నమ్మకం ఆత్మవిశ్వాసం కోల్పోవద్దని, గత రెండున్నర సంవత్సరాలుగా చూపించిన ధైర్యం భవిష్యత్తులోనూ కొనసాగించాలని కలెక్టర్ తెలిపారు. సింగరేణి వైద్య కళాశాల నుంచి మొదటి బ్యాచ్ గా వచ్చే 150 మంది వైద్యులు ప్రపంచంలోనే నలుమూలల్లో ఎక్కడ ఉన్న ప్రజలకు ఉత్తమమైన సేవలు అందిస్తూ కళాశాలకు గర్వకారణంగా ఉంటారని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సెక్రటేరియట్‌కు వాస్తు దోషం

బాహుబలి గేటుగా పిలిచే మెయిన్ గేటును పూర్తిగా మూసివేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎన్టీఆర్ మార్గ్ ఎంట్రీ నుంచి సౌత్ ఈస్ట్ గేటు వరకు ఎదురుగా కొత్త రోడ్డు నిర్మాణం చేయనున్నట్లు సమాచారం. గేట్ నెంబర్ 3 కి ఎదురుగా హుస్సేన్ సాగర్ వైపు మరో కొత్త గేటును సైతం పెట్టనున్నట్లు తెలుస్తోంది. హుస్సేన్ సాగర్ గేటు నుంచి సీఎం ప్రవేశించి.. గేటు నెంబర్ 3 నుంచి బయటకు వెళ్లేలా ప్లాన్ డిజైన్ చేస్తున్నారట. ఇక సెక్రటేరియట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయనున్నారు. అందుకు సంబంధించిన పనులకు సీఎం రేవంత్ శంకుస్థాపన చేశారు. డిసెంబర్9న విగ్రహాన్ని ఆవిష్కరిస్తామన్నారు. తెలంగాణ సంస్కృతి, చరిత్ర, వైభవం, పోరాట స్ఫూర్తి ఉట్టిపడేలా విగ్రహ రూపకల్పన చేయాలని జేఎన్టీయూ ఫైన్ ఆర్ట్స్ విభాగానికి సీఎం రేవంత్ ఆ బాధ్యతను అప్పగించారు. ఇప్పటికే అందుకు సంబంధించిన పనులు ప్రారంభమయ్యాయి. అయితే మెయిన్ గేటు ఎదురుగానే విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ చేశారు. దీంతో ఆ గేటు ద్వారా రాకపోకలు ఇబ్బందులు తలెత్తుతాయని భావించి బహుబలి గేటును పూర్తిగా మూసివేస్తున్నట్లు అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. తెలంగాణ సెక్రటేరియట్ విశేషాలుతెలంగాణ సచివాలయాన్ని మొత్తం 28 ఎకరాల్లో ఆరు అంతస్తుల్లో విశాలంగా నిర్మించారు.

ఆరో అంతస్తుల్లో ముఖ్యమంత్రి చాంబర్ ఏర్పాటు చేశారు. సెక్రటేరియట్‌లో మొత్తం 635 గదులు, 30 కాన్ఫరెన్స్ హాల్స్ ఏర్పాటు చేశారు. మహాద్వారం (దీన్నే మూసివేయనున్నట్లు సమాచారం) 29 అడగుల వెడల్పు, 24 అడుగుల ఎత్తు ఉంటుంది. సెక్రటేరియట్‌ను తాజ్ మహల్, గుల్బర్గా వంటి కట్టడాల్లో ఉన్నట్టుగానే గుమ్మటాలు నిర్మించారు. మ్మొత్తం 34 గుమ్మటాలు ఉన్నాయి. 165 అడుగుల ఎత్తులో ప్రధాన ద్వారాన్ని నిర్మించారు. సుమారు రూ.617 కోట్లతో నిర్మించిన తెలంగాణ కొత్త సచివాలయం 2023 ఏప్రిల్ 30న ప్రారంభించారు. అప్పటి సీఎం కేసీఆర్ సెక్రటేరియట్ ప్రారంభించగా.. ఆ తర్వాత కొన్ని నెలలకే వారి పార్టీ అధికారాన్ని కోల్పోయింది.

# భద్రాచలం రామయ్య భక్తులకు గుడ్‌న్యూస్

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి భక్తులకు తీపి కబురు. రామయ్య భక్తులు పవిత్రంగా స్వీకరించే అన్న ప్రసాదంపై ఆలయ ఈవో కీలక నిర్ణయం తీసుకున్నారు. అన్నదాన సత్రంలో ఆన్‌లైన్ సేవల అమలుకు ప్రణాళికను సిద్ధం చేశారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియను ఇప్పటికే పూర్తి చేశారు. చాలా కాలంగా ఆలయం వద్ద సంబంధిత అన్నసత్రం ఉద్యోగి భక్తులకు అన్నప్రసాదం టికెట్లు ఇస్తున్నారు. ఆ టికెట్లను తీసుకెళ్లి అన్నదాన సత్రంలో అందిస్తే.. అక్కడి సిబ్బంది భక్తులకు అన్న ప్రసాదం వడ్డించేవారు. ప్రతి రోజూ దాదాపు 1000 మందికి పైగా భక్తులు ఈ అన్న ప్రసాదం అవకాశాన్ని ఉపయోగించుకుంటున్నారు. ఇక వీకెండ్ డేస్ అయిన శని, ఆదివారాలతోపాటు ముఖ్యమైన పండగలు, ఉత్సవాల సమయాల్లో అన్నప్రసాదం అందుకుంటున్న భక్తుల సంఖ్య ఎక్కువగా ఉంటోంది. అయితే అన్న ప్రసాదం టికెట్లను గంటసేపు మాత్రమే ఇస్తుండటంతో రద్దీగా ఉండే సమయాల్లో భక్తులందరికీ అన్న ప్రసాదం అందటం లేదు. ఇక నుంచి ఈ సమస్య తలెత్తకుండా అన్నదానం తీసుకోవాలనుకునే ప్రతి ఒక్క భక్తుడికి భోజనం వడ్డించేందుకు ఆలయ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఆన్‌లైన్ రశీదుల ద్వారా భక్తులందరికీ అన్న ప్రసాదం అందించేందుకు సిద్ధమయ్యారు. ఆలయం పడమర మెట్లకు సమీపంలోనే అన్నదాన సత్రం ఉండగా.. ఆ ప్రాంతంలోనే ఆన్‌లైన్ టికెటింగ్ వ్యవస్థను అందుబాటులో తీసుకొస్తున్నారు. అన్నప్రసాదం స్వీకరంచాలనుకునే భక్తులు అక్కడ ఏర్పాటు చేసే కంప్యూటర్ కెమెరా ముందు నిలబడితే అది ఫొటో తీస్తుంది. అలా ఫొటో దిగినవారికి ప్రత్యేకంగా ఓ నంబర్‌తో అన్నప్రసాదం రసీదు వస్తుంది. దీన్ని తీసుకుని సత్రానికి వెళ్తే అక్కడి సిబ్బంది భోజనం వడ్డిస్తారు. స్వామివారి అన్న ప్రసాదం వితరణలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వటంతో పాటుగా రద్దీకి అనుగుణంగా వంటలు చేసి భక్తులకు వడ్డించాలని ఆలయ అధికారులు నిర్ణయించారు. ఎప్రస్తుతం అన్నప్రసాదంలో అన్నం, ఒక కూర, పప్పు, సాంబారు, పచ్చడి, మజ్జిగ, మిఠాయితో భక్తులకు భోజనం అందిస్తున్నారు. అన్నదానానికి కొందరు భక్తులు విశేషంగా విరాళాలు ఇస్తున్నారు. ఈ విరాళాలతో రామయ్య ఖాతాలో దాదాపు రూ.40 కోట్ల నిధి ఉంది. ఈ డబ్బులతో ప్రతిరోజూ 2 వేల మందికి తగ్గకుండా అన్నదానం కల్పించే అవకాశం ఉంది. అయితే అందుకు అనుగుణంగా సత్రం నిర్మించాల్సి ఉంది. త్వరలోనే సత్రం విస్తరణ చేపట్టి మరింత మంది భక్తులకు అన్నప్రసాదం అందిస్తామని ఆలయ అధికారులు చెబుతున్నారు.

# పసికందు కిడ్నాప్‌కు యత్నం

హైదరాబాద్,ఆంధ్రప్రభ : నగరంలోని కోఠి ప్రభుత్వాస్పత్రిలో పసికందును కిడ్నాప్ చేసేందుకు యత్నించిన మహిళను పోలీసులు అరెస్ట్ చేశారు. కోఠి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో అనుమానాస్పదంగా తిరుగుతున్న మహిళను గుర్తించి సెక్యూరిటీ గార్డు పోలీసులు సమాచారం ఇవ్వడంతో సుల్తాన్ బజార్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రెయిన్ బజార్ నెహ్రూనగర్ ప్రాంతానికి చెందిన అస్కారి బేగం (45) ఇండ్లలో పనిమనిషిగా పనిచేస్తూ జీవిస్తోంది. ఓగుర్తు తెలియని వ్యక్తి ఇచ్చిన ఆఫర్‌తో కిడ్నాప్‌కు యత్నించింది. ఈనెల 5న ఆస్పత్రిలో ఉన్నిసాబేగం అనే మహిళ మగబిడ్డకు జన్మనిచ్చివ్వగా ఆ శిశువును అపహరించేందుకు యత్నించింది. వెంటనే గమనించిన సెక్యూరిటీ గార్డు ఆమెను బెదిరించి అక్కడినుంచి పంపించాడు. అయితే మరనటి రోజు ఆస్పత్రికి వచ్చి అనుమానాస్పదంగా తిరుగుతుండటంతో సెక్యూరిటీ సిబ్బంది ఆమెను సుల్తాన్ బజార్ పోలీసులకు అప్పగించారు. అస్కారిబేగంపై కిడ్నాప్ కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఆస్కారిబేగంపై గతంలో పలు కేసులు ఉన్నట్లు తెలిసింది. 9 పోలీస్ స్టేషన్లలో ఇదే తరహా కేసులు నమోదు అయినట్టు పోలీసులు విచారణలో తేలింది.




# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :
ఓర్పు మార్పు నీతి నిజాయితీలకు నిలువెత్తు నిదర్శనం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి ని ప్రజల నుంచి పుట్టిన నాయకుడని మీకు రాజకీయాలు శాశ్వతం కాదు ప్రజలే శాశ్వతమని నిరూపించారు. మా ప్రయాణం చివరిదాకా మీతోనే అని తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి కి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న వారు తూప్రాన్ మండల తాజా మాజీ ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు. ఇమంపూర్ గ్రామ ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బక్క సత్యనారాయణ గౌడ్ ఇమంపూర్. గ్రామం మెదక్ జిల్లా

## సీఎం రేవంత్ రెడ్డి బర్త్ డే షెడ్యూల్వా

సీఎం రేవంత్ రెడ్డి తన జన్మదినం సందర్భంగా రేపు (నవంబర్ 08న).. హెలికాప్టర్‌లో కుటుంబ సమేతంగా ఉదయం 8:45 గంటలకు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చేరుకుంటారు. స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. స్వామివారి దర్శనం 10 గంటలకు వైటీడీఏ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఆలయంలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో చర్చించి.. పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. సమాచారం అనంతరం.. మధ్యాహ్నం ఒంటి గంటకు వలిగొండ మండలం సంగెం గ్రామానికి సీఎం రేవంత్ రెడ్డి చేరుకుంటారు. "మూసీ పునరుజ్జీవ ప్రజా చైతన్య యాత్ర" పేరుతో పాదయాత్ర ప్రారంభించనున్నారు. ఈ యాత్రలో భాగంగా.. మూసీ నది వెంట ఉన్న పరివాహక ప్రాంతాల గుండా పాదయాత్ర చేస్తూ.. అక్కడి రైతులతో ముచ్చటించనున్నారు. వారి బాధలు తెలుసుకుంటూనే.. మూసీ పునరుజ్జీవంపై భరోసా కల్పించనున్నారు. ఈ క్రమంలోనే.. భీమ లింగం, ధర్మారెడ్డి కాల్వలను కూడా రేవంత్ రెడ్డి సందర్శించనున్నారు. అనంతరం మూసీ పరివాహక ప్రాంతాల రైతులతో రేవంత్ రెడ్డి సమావేశం అవుతారు. మూసీ మురికి కూపంలో కొట్టుమిట్టాడుతున్న రైతుల యోగా క్షేమాలు అడిగి తెలుసుకుంటారు. రైతులను ఉద్దేశించి మాట్లాడతారు. రైతులతో సమావేశం అనంతరం తిరిగి హైదరాబాద్ బయలుదేరుతారంటూ.. రేవంత్ రెడ్డి పుట్టిన రోజు షెడ్యూల్‌తో పాటు పాదయాత్ర రూట్ మ్యాప్ గురించి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వివరించారు.ఇదిలా ఉంటే.. రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గాంధీ భవన్‌లో ఈరోజు (నవంబర్ 07న) "ఒకే ఒక్కడు.. ఎనుముల రేవంత్ రెడ్డి" అనే పుస్తకాన్ని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు.

## నాటు బాంబు, లక్ష్మీబాంబు కాదు.. త్వరలో ఆటమ్ బాంబ్ పేలబోతోంది

దీపావళికి ఒకటో రెండో పొలిటికల్ బాంబులు పేలతాయంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో ఒక్కసారి సంచలనంగా మారాయి. అయితే.. దీపావళికి ఎలాంటి బాంబులు పేలకపోవటంతో.. ఆయన వ్యాఖ్యలు ఆయనకే బూమరాంగ్ అయ్యాయంటూ ప్రతిపక్ష నేతలు తీవ్ర స్థాయిలో ఎద్దేవా చేశారు. కాగా.. కచ్చితంగా బాంబులు పేలతాయని వారి కామెంట్లు ఇప్పటికే కౌంటర్ ఇచ్చిన మంత్రి పొంగులేటి.. తాజాగా మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. నాటు బాంబు, లక్ష్మీ బాంబు కాదు.. త్వరలో ఆటమ్ బాంబే పేలబోతోందంటూ మంత్రి పొంగులేటి మరోసారి సంచలన కామెంట్ వదిలారు. "నాటు బాంబు, లక్ష్మీబాంబు కాదు.. త్వరలో ఆటమ్ బాంబ్ పేలబోతోంది. గుమ్మడికాయ దొంగ ఎవరు అంటే.. కొందరు భుజాలు తడుముకుంటున్నారు. తప్పు చేసిన వారిని చట్టం వదిలిపెట్టదు. తప్పు చేయకపోతే ఉలికిపాటు ఎందుకు. రూ.55 కోట్లు ఎక్కడికి వెళ్లాయో బయటపడతాయి." అంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ హయాంలో నిర్వహించిన ఫార్ములా వన్ కార్ రేసింగ్ విషయంలో నిధుల విడుదల వ్యవహారంలో అవకతవకలు జరిగాయంటూ కీలక ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో.. ఈడీ విచారణ కొనసాగుతోంది. అయితే.. ఫార్ముల్ వన్ కార్ రేసింగ్ జరిగిన సమయంలో.. కేటీఆర్ మంత్రిగా ఉండగా.. ఆయన సమక్షంలోనే.. ఆయన ఆదేశాలతోనే నిధులు విడుదల చేశామంటూ అధికారులు కూడా తెలిపినట్టుగా ఈడీ పేర్కొంటోంది. కాగా.. ఈ విషయంలో కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయనున్నారని.. అరెస్టుకు రంగం సిద్ధమైందని రకరకాల వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా.. గవర్నర్‌ను సీఎం రేవంత్ రెడ్డి కలిసి ఇదే విషయంపై ఆయనతో చర్చించి అనుమతి తీసుకున్నట్టుగా కూడా వార్తలు వస్తున్నాయి. ఈ వార్తలపై కేటీఆర్ కూడా స్పందించారు. తానే స్వయంగా సంతకం చేశానని.. హైదరాబాద్ భవిష్యత్తు కోసమే అలా చేశానంటూ మీడియా ముఖంగా ఒప్పుకున్నారు. తనను అరెస్ట్ చేస్తే చేసుకోవాలని.. ఆనందంగా జైలులో యోగా చేసుకుంటానని.. మళ్లీ బయటకు వచ్చి పాదయాత్ర చేసుకుంటానంటూ చాలా సింపుల్‌గా సమాధానం ఇవ్వటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలపైనే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ.. ఈ వ్యాఖ్యలు చేసినట్టుగా తెలుస్తోంది. అంతేకాకుండా.. త్వరలోనే కేటీఆర్‌ను ప్రభుత్వం అరెస్ట్ చేయనుందని.. అదే మంత్రి చెప్తున్న ఆటమ్ బాంబ్ అంటూ నెట్టింట పలువురు జోస్యం చెప్తూ పోస్టులు పెడుతున్నారు. మరి ఏం జరగనుందనేది ప్రస్తుతం కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది.

## 'హైడ్రా' కూల్చివేతలు మళ్లీ ప్రారంభం

అందుకు అనుగుణంగా హై పవర్స్‌తో రంగంలోకి దిగబోతుంది. పార్కులు, రోడ్లు, ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఫోకస్ పెట్టింది. ప్రస్తుతం చెరువులు, కుంటల ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్ల సర్వే పనులు నడుస్తుండగా.. పార్కులు, రోడ్లు, ప్రభుత్వ స్థలాల్లోని అక్రమ నిర్మాణాల కూల్చవేతకు సిద్ధమైంది. అనుమతులకు విరుద్దంగా చేపట్టిన నిర్మాణాలపై ఉక్కుపాదం మోపేందుకు రెడీ అయింది. నగరంలోని పార్కులు, రోడ్లు, ప్రభుత్వ స్థలాల్లోని నిర్మాణాలు చేపట్టిన 50 మంది ఆక్రమణదారులకు ఇప్పటికే హైడ్రా నోటీసులు జారీచేసింది. ఈ నిర్మాణాలపై లిఖితపూర్వక వివరణ ఇవ్వాలని 7 రోజుల కాలపరిమితితో మొదటి నోటీసు జారీ చేయగా.. 15 రోజుల కాలపరిమితితో మరో నోటీసులు అందజేశారు.

ఆక్రమణదారుల నుంచి సరైన సమాధానం రాకపోతే కూల్చివేతలు చేపట్టేందుకు హైడ్రా సిద్ధమైంది. ఒక వేళ సకాలంలో స్పందించినా.. సమాధానానికి హైడ్రా సంతృప్తి చెందకపోయినా చర్యలు తప్పవని హైడ్రా అధికారులు ఆక్రమణదారులను హెచ్చరిస్తున్నారు. నగర శివారు మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో అక్రమ నిర్మాణాలను సైతం హైడ్రా నేలమట్టం చేయనుంది. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని మున్సిపాలిటీలు, ఇతర ప్రభుత్వ సంస్థలకు చెందిన స్థలాలపై హైడ్రా అధికారులు స్పెషల్ ఫోకస్ పెట్టారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుని చేపట్టిన నిర్మాణాలను స్వాధీనం చేసుకోనున్నారు. కాగా, మూడు నెలల క్రితం హైడ్రా కూల్చివేతలు ప్రారంభించగా.. ఇప్పటికే వందల అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేశారు. గత నెల రోజులుగా హైడ్రా కూల్చివేతలకు బ్రేక్ పడగా.. తిరిగి బుల్డోజర్లు స్టార్ట్ చేసేందుకు అధికారులు రెడీ అవుతున్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794



# అమెరికాలో ట్రంప్ గెలుపు..

## రాకెట్ కంటే వేగంగా దూసుకెళ్లిన బిట్ కాయిన్..

అమెరికాలో అధ్యక్ష ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ప్రారంభ ట్రెండ్స్‌లో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రత్యర్థి కమలా హారిస్ కంటే ముందంజలో ఉన్నారు. ట్రంప్ రాక దృష్ట్యా క్రిప్టోకరెన్సీ కూడా పెరుగుతోంది. నేడు బిట్‌కాయిన్‌తో సహా పలు కరెన్సీల ధరలు పెరిగాయి. బిట్‌కాయిన్ దాని అత్యధిక ధరను చేరుకోగా డాడ్జ్‌కాయిన్ 20 శాతం కంటే ఎక్కువ పెరుగుదలను చూసింది. బుధవారం ఉదయం 11 గంటలకు బిట్‌కాయిన్ ధర 8 శాతానికి పైగా పెరిగింది. ఈ పరిస్థితిలో 75 వేల డాలర్లు దాటింది. ఇప్పటి వరకు ఇదే అత్యధిక ధర. రూపాయి లెక్కన చూస్తే రూ.63 లక్షలకు పైమాటే. అమెరికన్ వ్యాపారవేత్త , ప్రపంచంలోని అత్యంత ధనవంతుడు ఎలోన్ మస్క్ ఇష్టమైన క్రిప్టోకరెన్సీ అయిన డాడ్జ్‌కాయిన్ 20శాతం కంటే ఎక్కువ పెరిగి $0.20 (రూ. 17.19)కి చేరుకుంది.అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించడం వల్ల క్రిప్టోకరెన్సీ మార్కెట్ లో భారీ బూమ్ నెలకొంది. బిట్‌కాయిన్ తొలిసారిగా 75,000 డాలర్ల మార్కును దాటింది. క్రిప్టోకరెన్సీ మార్కెట్‌కు (బిట్‌కాయిన్‌పై ఎన్నికల ప్రభావం) ట్రంప్ విధానాలు మరింత అనుకూలంగా ఉన్నాయని బిట్‌కాయిన్ ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. ట్రంప్ అధికారంలోకి వస్తే బిట్ కాయిన్ ధర మరింత పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. డొనాల్డ్ ట్రంప్ తన ఎన్నికల ర్యాలీలలో అమెరికాను క్రిప్టో రాజధానిగా చేయడం గురించి చాలాసార్లు మాట్లాడారు. దీంతో క్రిప్టోకరెన్సీ ఇన్వెస్టర్లను ముఖ్యంగా యువతను ఆకర్షించేందుకు ప్రయత్నించాడు. ట్రంప్‌తో పాటు అతని బలమైన మద్దతుదారు, టెస్లా యజమాని ఎలోన్ మస్క్ కూడా క్రిప్టోకరెన్సీని ఇష్టపడతారు. అమెరికాలో క్రిప్టోకరెన్సీలలో పెట్టుబడి పెట్టే వారి సంఖ్య మొత్తం జనాభాలో దాదాపు 16 శాతం ఉంది. ఇది ఎన్నికల ఫలితాలపై పెద్ద ప్రభావాన్ని చూపిందనే చెప్పాలి. ప్రపంచంలోని



అత్యంత సంపన్న వ్యాపారవేత్తలలో ఒకరైన ఎలోన్ మస్క్ బిట్‌కాయిన్, ఎథెరియం, డాగ్‌కాయిన్, షిబుయిన్‌లను కలిగి ఉన్నారు. మీడియా నివేదికల ప్రకారం.. మస్క్ ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టోకరెన్సీలో 140 మిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టాడు. ఈ పెట్టుబడి అంతా అతని ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా ద్వారా చేయబడింది. మస్క్ వ్యక్తిగతంగా Ethereum, Dogecoinలో కూడా పెట్టుబడి పెట్టాడు. అయితే, దాని విలువ గురించి సమాచారం తెలియదు.

## ట్రంప్‌తో భారత పరిశ్రమకు దెబ్బే..!

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నిక కానున్న నేపథ్యంలో భారత పరిశ్రమలో ఆందోళన నెలకొంది. అమెరికా కొత్త ప్రభుత్వ తొలి ఎజెండాలో ఆటో మొబైల్స్, వస్త్ర, ఔషధ పరిశ్రమ వస్తువులపై దిగుమతి సుంకాలు భారీగా పెంచే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే జరిగితే భారతీయ ఎగుమతిదారులు అధిక కస్టమ్స్ సుంకాలను ఎదుర్కోవలసి ఉంటుందని వాణిజ్య నిపుణులు విశ్లేషిస్తున్నారు. హెచ్-1బి వీసా జారీ నిబంధనలను కూడా ట్రంప్ కఠినతరం చేయవచ్చు. అదే జరిగితే భారతీయ ఐటి సంస్థల ఖర్చులు, వృద్ధిపై ప్రభావం చూపుతుందని నిపుణులు అంటున్నారు. భారత ఐటి ఎగుమతి ఆదాయాల్లో 80 శాతానికి పైగా యుఎస్ నుంచే వస్తున్నాయి. వీసా విధానాలను కఠినతరం చేస్తే ఈ రంగం ఒత్తిడిని ఎదుర్కోనుంది. భారత అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా అమెరికా ఉంది. ఐటి సేవల్లో 190 బిలియన్ డాలర్ల వార్షిక వాణిజ్యం నమోదవుతోంది. చైనా సహా భారత్‌పైనా ట్రంప్ అధిక సుంకాలను వేసే అవకాశాలున్నాయని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జిటిఆర్ఐ) వ్యవస్థాపకుడు అజరు శ్రీవాస్తవా పేర్కొన్నారు. భారత్ అతిపెద్ద సుంకాల దుర్వినియోగ దేశమని 2020లో ట్రంప్ తీవ్ర విమర్శలు గుప్పించారు. రెండో దఫా గెలుపొందిన ట్రంప్ మరోమారు వాణిజ్య భారాలను మోపే అవకాశం లేకపోలేదన్నారు. "ట్రంప్ ప్రభుత్వ ఫస్ట్ ఎజెండా భారతీయ వస్తువులపై మరింత సుంకాలను మోపవచ్చును. ముఖ్యంగా వాహన రంగం, మద్యం, వస్త్ర, ఔషధ రంగాల భారత ఎగుమతులుకు అడ్డంకులు వేయవచ్చు. టారీఫ్‌లను పెంచడం ద్వారా అమెరికా మార్కెట్‌లో మన ఉత్పత్తులు పోటీ పడలేవు. దీంతో ఆయా కంపెనీల ఆదాయాలు పడిపోనున్నాయి." అని శ్రీవాస్తవ విశ్లేషించారు. చైనాపై అమెరికా కఠిన వైఖరి భారతీయ ఎగుమతిదారులకు కొంత ఉపశమనం కలిగించవచ్చన్నారు. అమెరికా-భారత్ దేశాల మధ్య 2022-23లో ద్వైపాక్షిక వాణిజ్యం 129.4 బిలియన్ డాలర్లుగా, 2023-24లో 120 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది.

## రూ.10 వేలు కట్టి యాక్టివా కొనేయచ్చు



భారత మార్కెట్లో స్కూటర్లకు మంచి ప్రజాదరణ ఉంది. ఇప్పుడు మనదేశంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన స్కూటర్ గురించి చెప్పాలంటే అది హోండా యాక్టివా. ఈ స్కూటర్ ధర అందుబాటులో ఉండటంతోపాటు మంచి మైలేజీని కూడా ఇస్తుంది. మీరు కూడా హోండా యాక్టివాను కొనుగోలు చేయాలని ప్లాన్ చేస్తుంటే, దాని డౌన్ పేమెంట్, ఈఎంఐ గురించిన వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

హోండా యాక్టివా ఎక్స్ షోరూమ్ ధర రూ.76,684 నుంచి రూ.82,684 మధ్యలో ఉంది. దీని టాప్ మోడల్ ఆన్ రోడ్ ధర గురించి రూ.92,854గా ఉంది. హోండా యాక్టివా మూడు వేరియంట్లలో అందుబాటులో ఉంది. మీరు రూ. 10,000 డౌన్ పేమెంట్తో హోండా యాక్టివా బేస్ మోడల్ను కొనుగోలు చేస్తే, బ్యాంక్ లేదా ఫైనాన్స్ కంపెనీ మీకు దాదాపు రూ. 80,000 రుణం ఇస్తుంది. దానిపై మీరు 9.7 శాతం వడ్డీ చెల్లించాలి. మీరు ఐదు సంవత్సరాల కాల పరిమితితో లోన్ తీసుకుంటే మీరు ప్రతి నెలా రూ. 2500 వరకు ఈఎంఐ చెల్లించాల్సి ఉంటుంది. మీరు 5 సంవత్సరాలలో బ్యాంకుకు మొత్తం రూ.92,900 చెల్లిస్తారు. హోండా ఈ స్కూటర్లో 109.51 సీసీ ఇంజన్ను అందించింది. ఈ ఇంజన్ గరిష్టంగా 7.79 పీఎస్ శక్తిని, 8.84 ఎన్ఎం పీక్ టార్క్ను జనరేట్ చేస్తుంది. ఇది కాకుండా కంపెనీ తెలుపుతున్న దాని ప్రకారం ఈ స్కూటర్ 50 కిలోమీటర్ల వరకు మైలేజీని కూడా అందిస్తుంది. అదే సమయంలో ఇందులో డ్రమ్ బ్రేక్స్ అందించారు. ఈ స్కూటర్ బరువు దాదాపు 109 కిలోలుగా ఉంది. ఈ స్కూటర్లో అనలాగ్ స్పీడోమీటర్, ఓడోమీటర్, ప్యాసింజర్ ఫుట్రెస్ట్, ఈఎస్పీ టెక్నాలజీ, షట్టర్ లాక్ ఉన్నాయి. అలాగే ఈ స్కూటర్లో 5.3 లీటర్ల పెద్ద ఫ్యూయల్ ట్యాంక్ ఉంది. మార్కెట్లో ఈ స్కూటర్ టీవీఎస్ జూపిటర్, సుజుకి యాక్సెస్ 125 వంటి స్కూటర్లకు ప్రత్యక్షంగా పోటీని ఇస్తుంది.

## భారత్‌లో కైలాక్ కాంపాక్ట్ ఎస్‌యూవీ లాంచ్ చేసిన స్కోడా



స్కోడా, కాంపాక్ట్ ఎస్‌యూవీని ఈ రోజు భారత్‌లో లాంచ్ చేసింది, దీని ప్రారంభ ధర రూ.7.89 లక్షలు. బుకింగ్‌లు డిసెంబర్ 2న ప్రారంభమవుతాయి. డెలివరీలు 2024, జనవరి 27 నుంచి మొదలవుతాయి. స్కోడా కైలాక్‌ను భారత మార్కెట్‌లో కీలక ప్లేయర్‌గా మార్చాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. కైలాక్.. మార్కెట్లో హ్యుందాయ్ వెన్యూ, టాటా నెక్సాన్, మారుతీ బ్రెజా, మహీంద్రా 3%ఞా% వంటి కార్లతో పోటి పడనుంది. కైలాక్ లోపల భాగంలో యాపిల్ కార్‌ప్లే, ఆండ్రాయిడ్ ఆటోకు సపోర్ట్‌గా 10 అంగుళాల టచ్‌స్క్రీన్ అమర్చి ఉన్నాయి. ఈ ఎస్‌యూవీలో డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, వెనుక ఏసీ వెంట్‌లు, సింగిల్ పేన్ సన్‌రూఫ్ కూడా ఉన్నాయి. ఇతర సౌకర్యవంతమైన ఫీచర్లలో..కీలెస్ ఎంట్రీ, వైర్‌లెస్ ఫోన్ ఛార్జింగ్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు ఉన్నాయి. భద్రతాపరంగా కైలాక్ అన్ని వేరియంట్లలో సమగ్రమైన ఫీచర్లతో వస్తుంది. వీటిలో ఆరు ఎయిర్ బ్యాగ్‌లు, ఈబీడీతో కూడిన ఏబీఎస్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, ట్రాక్షన్ కంట్రోల్, ప్రయాణీకులందరికీ 3-పాయింట్ సీట్ బెల్ట్‌లు ఉన్నాయి. కైలాక్ 1.0-లీటర్, 3-సిలిండర్ టర్బోఛార్జ్ పెట్రోల్ ఇంజిన్‌తో వస్తుంది. స్కోడాకు భారత్ కీలకమైన మార్కెట్. ఈ బ్రాండ్‌కు సంబంధించి 50% ఉత్పత్తులు చెక్ రిపబ్లిక్ వెలుపల జరుగుతున్నాయి. భారత్‌లో 2026 నాటికి ఏడాదికి ఒక లక్ష కార్లను విక్రయించాలని స్కోడా లక్ష్యంగా పెట్టుకుంది.

## లాభాలను తెచ్చిపెట్టే బెస్ట్ స్టాక్‌లు!

మ్యూచువల్ ఫండ్స్ లో కూడా పెట్టుబడులు పెడుతున్నారు. అయితే స్టాక్ మార్కెట్ లోకి వచ్చే వారికి వివిధ కంపెనీల స్టాక్ లపై కనీస అవగాహన అవసరం. కొందరు విశ్లేషకులు తాజాగా అందుబాటులో ఉన్న కొన్ని స్టాక్ లను సిఫారసు చేస్తున్నారు. వాటి రాబడిని కూడా అంచనా వేసి చెబుతున్నారు. ఆ ప్రకారం.. 16 శాతం నుంచి 29 శాతం మధ్య రాబడినిచ్చే స్టాక్‌ల వివరాలు. డాబర్: ఈ సంస్థ స్టాక్ లకు నోమురా సంస్థ బ్రోకరేజ్ చేస్తోంది. డాబర్ స్టాక్ ధర ప్రస్తుతం రూ.543 ఉంది. భవిష్యత్తులో రూ. 650 పెరుగుతుందని ఆశిస్తున్నారు. ప్రస్తుతం ధర తక్కువగా ఉండడం వల్ల కొనుగోలుకు అనుకూలంగా ఉంటుంది. రిస్క్ తో పాటు రివార్డుకు అవకాశం ఉంది. డాబర్ లిమిటెల్ అనేది భారతీయ బహుళజాతి కన్స్యూమర్ గూడ్స్ కంపెనీ. ఈ సంస్థను ఎస్కే బర్మన్ స్థాపించారు. దీని ప్రధాన కార్యాలయంలో ఘజియాబాద్ లో ఉంది. ఆయుర్వేద వైద్యం, వినియోగదారుల ఉత్పత్తులను తయారు చేస్తుంది. దేశంలోని అతి పెద్ద మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ కంపెనీల్లో ఇది ఒకటి. ఆదిత్య బిర్లా క్యాపిటల్: ఇన్వెస్టిక్ బ్రోకరేజ్ సంస్థ ద్వారా ఈ కంపెనీ స్టాక్ ల లావాదేవీలు జరపొచ్చు. ప్రస్తుతం స్టాక్ ధర రూ.206 కాగా.. రాబోయే రోజుల్లో రూ.265కి పైగా పెరిగే అవకాశం ఉంది. మూడు సంవత్సరాల్లో స్థిరమైన ఆదాయ వృద్ధి సాధిస్తుందని భావిస్తున్నారు. ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ (ఏబీసీఎల్)కు చెందిన అనుబంధ సంస్థలు రక్షణ, పెట్టుబడి, ఫైనాన్సింగ్ రంగాలలో బలమైన ఉనికిని కలిగి ఉన్నాయి. వీటికి దేశవ్యాప్తంగా 1048 శాఖలు ఉన్నాయి. ప్రెస్టీజ్ ఎస్టేట్: ప్రెస్టీజ్ ఎస్టేట్ కు చెందిన స్టాక్ లు కూడా మంచి రాబడిని ఇస్తాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. జేపీ మోర్గాన్ బ్రోకరేజ్ సంస్థ ఈ స్టాక్ లావాదేవీలు నిర్వహిస్తోంది. ప్రెస్టీజ్ ఎస్టేట్ స్టాక్ ధర (సీఎంపీ) రూ.1638 ఉంది. ఈ ధర రూ.1900కు పెరుగుతుందని భావిస్తున్నారు. ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ దేశంలోని 12 కంటే ఎక్కువ ప్రాంతాలలో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. రిటైల్, హాస్పిటాలిటీ, ప్రాపర్టీ మేనేజ్ మెంట్, వేర్ హౌస్ తదితర రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. నైకా: జెఫిరీస్ బ్రోకరేజ్ సంస్థ ద్వారా వీటిని కొనుగోలు చేసుకోవచ్చు. నైకా కంపెనీ స్టాక్ ధర ప్రస్తుతం రూ.184.15గా ఉంది. భవిష్యత్తులో రూ.220కి చేరవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బ్యూటీ, వ్యక్తిగత ఉత్పత్తులపై దృష్టి పెట్టడం వల్ల స్టాక్ లు ఊపందుకుంటాయని భావిస్తున్నారు.

ముంబై కేంద్రంగా నైకా కంపెనీ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. వెబ్ సైట్, మొబైల్ యాప్, దేశంలోని దాదాపు 100 దుకాణాల ద్వారా బ్యూటీ, వెల్నెస్, ఫ్యాషన్ ప్రోడక్టులు విక్రయిస్తోంది.



## నష్టాల్లో ట్రేడవుతున్న స్టాక్ మార్కెట్లు..

### 24,400 దిగువకు నిఫ్టీ



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం నష్టాల బాట పట్టాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించడంతో నిన్నటి ట్రేడింగ్ సెషన్‌లో దూసుకెళ్లిన సూచీలు నేడు ఒత్తిడికి గురవుతున్నాయి. మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో నేటి ట్రేడింగ్‌లో సూచీలు నష్టాల్లో సాగుతున్నాయి. ఉదయం 9:30 గంటల సమయంలో సెన్సెక్స్ 375 పాయింట్లు కుంగి 80,003 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 130 పాయింట్లు తగ్గి 24,353 వద్ద కొనసాగుతోంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 5పైసలు పెరిగి 84.26 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్ 30 సూచీలో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, నెస్లే ఇండియా, ఎస్‌బీఐ, ఎం అండ్ ఎం, మారుతీ సుజుకీ, టైటాన్, టాటా మోటార్స్ షేర్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. టాటా స్టీల్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా షేర్లు మాత్రమే లాభాల్లో కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 75.47 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బంగారం ఔన్సు 2,664.70 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అమెరికా మార్కెట్లు బుధవారం లాభాలతో ముగిశాయి. ఆసియా-పసిఫిక్ మార్కెట్లు నేడు మిశ్రమంగా ట్రేడవుతున్నాయి. ఆస్ట్రేలియా ఏఎస్ఎక్స్ 0.05శాతం, షాంగై 0.76శాతం, హాంకాంగ్ హాంగ్‌సెంగ్ సూచీ 0.71శాతం మేర లాభాల్లో ట్రేడవుతున్నాయి. జపాన్ నిక్కీ 0.41శాతం నష్టంతో ట్రేడవుతోంది. అక్టోబర్‌లో పెద్దఎత్తున విక్రయాలకు దిగిన విదేశీ సంస్థాగత మదుపర్లు నవంబర్ నెలలోనూ అదే బాటలో పయనిస్తున్నారు. బుధవారం నికరంగా రూ.4,446 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. అదే సమయంలో దేశీయ సంస్థాగత మదుపర్లు నికరంగా రూ.4,889 కోట్ల షేర్లను కొనుగోలు చేశారు.

# దేశ ప్రజలపై మోడీ సర్కార్‌కు ఆసక్తి లేదు



న్యూఢిల్లీ : దేశంలోని సొంత ప్రజలపై మోడీ సర్కార్‌కు ఆసక్తి లేదని, ఎంతసేపూ కార్పొరేట్లు, బహుళజాతి సంస్థల సేవలోనే ఉన్నారని ప్రముఖ ఆర్థిక వేత్త, ప్రొఫెసర్ ఉత్స పట్నాయక్ అన్నారు. బుధవారం నాడిక్కడ హరికిషన్ సింగ్ సుర్జీత్ భవన్‌లో పుచ్చలపల్లి సుందరయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పి.సుందరయ్య రెండో స్మారకోపన్యాసం జరిగింది. ప్రొఫెసర్ ఉత్సా పట్నాయక్ స్మారకోపన్యాసం చేశారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాల వెనుక అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాల ప్రయోజనాలే ఉన్నాయని పేర్కొన్నారు. తమ పౌరులకు ఆహార భద్రత కల్పించే హక్కును భారతదేశం వంటి దేశాలకు అభివృద్ధి చెందిన దేశాలు నిరాకరించడానికి ప్రయత్నిస్తున్నాయని తెలిపారు. అభివృద్ధి చెందిన దేశాల్లో వ్యవసాయాన్ని వైవిధ్యపరిచే అవకాశం లేని, భారతదేశంలో, ఇతర ప్రాంతాలలో తమకు అవసరమైన పంటలను ఉత్పత్తి చేసి లాభాలు పొందాలని ప్రయత్నిస్తున్నాయని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం తన సొంత ప్రజలను రక్షించడానికి ఆసక్తి చూపలేదని, అభివృద్ధి చెందిన దేశాలు, కార్పొరేట్ల ఒత్తిడికి లొంగిపోయిందని అన్నారు. రైతుల తీవ్ర ప్రతిఘటన ఫలితంగా మోడీ ప్రభుత్వం వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకోవాల్సి వచ్చిందని, కానీ అభివృద్ధి చెందిన దేశాలు, బహుళజాతి సంస్థలకు మింగుడు పడటం లేదని పేర్కొన్నారు. వారు భారతదేశ వ్యవసాయం, వ్యవసాయ మార్కెట్లను వివిధ మార్గాల్లో స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నారని వివరించారు. ఇందుకోసం ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ)ను ప్రయోగిస్తున్నారని, నయా ఉదారవాద ఆర్థిక విధానాలు భారతదేశ ప్రజల పోషకాహార స్థితిని ప్రతికూలంగా ప్రభావితం చేశాయని అన్నారు.

## హాటెస్ట్ ఇయర్ 2024!

2024ను ప్రపంచ అత్యంత వేడి సంవత్సరం(హాటెస్ట్ ఇయర్) అవుతుందని యూరోపియన్ యూనియన్ యొక్క కోపర్నికస్ క్లైమేట్ చేంజ్ సర్వీస్ (సి3ఎస్) గురువారం తెలిపింది. జనవరి నుండి అక్టోబర్ వరకు సగటు ప్రపంచ ఉష్ణోగ్రత రికార్డు స్థాయిలో ఉండటంతో ఈ విధంగా పేర్కొంది. ఈ రికార్డుకు కారణం వాతావరణ మార్పులేనని సి3ఎస్ డైరెక్టర్ కార్లో బ్యూంటెంపో రాయిటర్స్‌తో అన్నారు. అజర్‌బైజాన్‌లో వచ్చే వారం యుఎన్ కాప్–29 వాతావరణ శిఖరాగ్ర సమావేశానికి ముందు ఈ డేటా విడుదల చేయబడింది. వాతావరణ మార్పులను పరిష్కరించడానికి దేశాలు నిధులలో భారీ పెరుగుదలను అంగీకరించడానికి ప్రయత్నిస్తాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించడంతో చర్చలపై అంచనాలు తారుమారయ్యాయి. వాతావరణం సాధారణంగా వేడెక్కుతోంది. అన్ని ఖండాలలో, అన్ని సముద్ర బేసిన్‌లలో వేడెక్కుతోందన్నారు. గ్లోబల్ వార్మింగ్‌కు ప్రధాన కారణం బొగ్గు, చమురు మరియు వాయువు నుండి వెలువడే కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలు.



## ముల్లా ఉమర్ కుమారుడితో భారత విదేశాంగ శాఖ ఉన్నతాధికారి భేటీ

అఫ్ఘనిస్తాన్‌ను పాలిస్తున్న తాలిబన్లతో భారత్ సంబంధాల వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అఫ్ఘనిస్తాన్ రక్షణ శాఖ మంత్రి ముల్లా మహ్మద్ యాకుబ్‌తో భారత విదేశాంగ శాఖ జాయింట్ సెక్రెటరీ (పాకిస్తాన్– అఫ్ఘనిస్తాన్– ఇరాన్ డివిజన్) జేపీ సింగ్ తొలిసారిగా బుధవారం భేటీ అయ్యారు. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై ఈసందర్భంగా చర్చించారు. తాలిబన్ సుప్రీం నేత ముల్లా ఉమర్ కుమారుడే ముల్లా మహ్మద్ యాకుబ్. అఫ్ఘనిస్తాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తఖీ, అఫ్ఘనిస్తాన్ మాజీ అధ్యక్షుడు హమీద్ కర్జాయ్‌లతోనూ జేపీ సింగ్ వేర్వేరుగా సమావేశమయ్యారు. ఈ సమావేశాలపై భారత విదేశాంగ శాఖ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అఫ్ఘనిస్తాన్ రక్షణ శాఖ మాత్రం ఈ సమావేశాల వివరాలను ట్విట్టర్ వేదికగా వెల్లడించింది. మానవతా సాయం, వివిధ రంగాల్లో ఇరుదేశాల పరస్పర సహకారం వంటి అంశాలపై ఈ భేటీలో చర్చ జరిగిందని తెలిపింది. కాగా, అఫ్ఘనిస్తాన్‌లోని తాలిబన్ ప్రభుత్వాన్ని ఇంకా భారత్ అధికారికంగా గుర్తించలేదు.

# ప్రత్యేక హోదా పునరుద్ధరించండి



శ్రీనగర్ : జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేక హోదాను పునరుద్ధరించాలని కోరుతూ జమ్మూకాశ్మీర్ శాసనసభ బుధవారం ఓ తీర్మానాన్ని ఆమోదించింది. బిజెపి శాసన సభ్యులు దీనిని వ్యతిరేకించారు. అసెంబ్లీలో రచ్చకు యత్నించారు. రాష్ట్ర హోదా పునరుద్ధరణ కోరుతూ నేషనల్ కాన్ఫరెన్స్ నాయకులు, ఉప ముఖ్యమంత్రి సురీందర్ కుమార్ చౌదరి శాసనసభలో ఈ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ ఆర్టికల్ 370 హామీ ఇచ్చిన ప్రత్యేక హోదా పునురుద్ధరించాలని ఈ సభ కోరుతోంది అన్నారు. జమ్మూకాశ్మీర్ ప్రజల గుర్తింపు, సంస్కృతి,

హక్కులను పరిరక్షణకు ఇది అవసరం, దీనిని కేంద్రం గతంలో ఏకపక్షంగా తొలగించడంపై ఈ సభ ఆందోళన వ్యక్తం చేస్తోంది' అని ఆ తీర్మానంలో తెలియ జేశారు. ప్రత్యేక హోదా, రాజ్యాంగ గ్యారంటీల పునరు ద్ధరణ కోసం జమ్మూకాశ్మీర్ ప్రజా ప్రతినిధులతో సంప్ర దింపులు ప్రారంభించాలని, రాజ్యాంగ వ్యవస్థలపై దృష్టి సారించాలని ఆ తీర్మానంలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర హోదా పునరుద్ధరణకు చేపట్టే ఏ ప్రక్రియ అయినా దేశ ఐక్యతను, జమ్మూకాశ్మీర్ ప్రజల చట్టబద్ధమైన ఆకాంక్షలను పరిరక్షించాలని తెలిపారు. ఈ తీర్మానాన్ని ఎన్‌సి నాయకులు, ఆరోగ్య మంత్రి సకీనా టూ బలపర్చారు. స్పీకర్ అబ్దుల్ రహీమ్ రాథర్ ఈ తీర్మానాన్ని ఓటింగ్ కోసం ఉంచారు. మెజార్టీ సభ్యులు దీన్ని ఆమోదించారు. ఎన్‌సితోపాటు, పిడిపి, ఎఐపి, జమ్ముకాశ్మీర్ పీపుల్స్ కాన్ఫరెన్స్ చీఫ్ సజాద్ లోన్, స్వతంత్ర సభ్యులు షబీర్ కుల్లారు తీర్మానికి మద్దతు పలికారు. అయితే ఈ తీర్మానంపై బిజెపి ఎమ్మె ల్యేలు రెచ్చిపోయారు. సభ ఆమోదించినా తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. వెల్‌లోకి దూసుకెళ్లారు. దీంతో సభను స్పీకర్ 15 నిమిషాల పాటు వాయిదా వేశారు. సభ తిరిగి సమావేశమైన తరువాత కూడా బిజెపి సభ్యులు గలభా సృష్టించడంతో సభను రేపటికి వాయిదా వేశారు. జమ్మూకాశ్మీర్ శాసనసభకు పదేళ్ల విరామం తర్వాత ఇటీవలే ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికలు తర్వాత అసెంబ్లీ సమావేశం కావడం ఇదే మొదటిసారి.

# టెక్సాస్ 19వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్‌లో జోడీ అరింగ్టన్ విజయం..



రిపబ్లికన్ పార్టీ సభ్యుడు, టెక్సాస్ 19వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నాయకుడు జోడీ అరింగ్టన్ గురించి దేశం మొత్తం పరిచయం అవసరం లేదు. తను నాయకత్వం వహించిన ప్రాంతం నుంచి ఎన్నికవుతూనే ఉన్నారు. దాదాపు చాలా సంవత్సరాలు ఈ ప్రాంతానికి నాయకత్వం వహించారు. జార్జి డబ్ల్యూ బుష్ గవర్నటోరియల్, ప్రెసిడెన్షియల్ అడ్మని స్ట్రేషన్ లో సభ్యుడిగా కూడా కొనసాగారు. జీన్–బెట్టీ అరింగ్టన్ కుమారుడు అరింగ్టన్. ప్లెయిన్ వ్యూలో పెరిగాడు. 2000 లో బుష్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ప్రెసిడెంట్ కు స్పెషల్ అసిస్టెంట్, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ ప్రెసిడెన్షియల్ పర్సనల్ గా చేశారు. 2014లో టెక్సాస్ స్టేట్ సెనేట్ డిస్ట్రిక్ట్ 28 కు ప్రత్యేక ఎన్నికల్లో ఓటమి పాలయ్యాడు. ఆ తర్వాత గెలుస్తూ వచ్చారు. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో లిబర్టేరియన్ అభ్యర్థి బెర్నార్డ్ జాన్సన్, ఇండిపెండెంట్ అభ్యర్థి నాథన్ లూయిస్ పై జోడీ అరింగ్టన్ విజయం సాధించారు. టెక్సాస్ లోని 19వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి ఐదోసారి ఎన్నికయ్యారు. ఆయన మాట్లాడుతూ 'మీకు సేవ చేయడం, వెస్ట్ టెక్సాస్ విలువల కోసం పోరాడడం జీవితకాల గౌరవం' అని చైర్మన్ అరింగ్టన్ అన్నారు. 'సంవత్సరాలుగా మీరు ఇస్తున్న మద్దతుకు ధన్యవాదాలు – మేము ప్రతిరోజూ మీ ఆశీస్సులను కోరుకుంటాం. 'నేను అడిగిన దానికన్నా, ఊహి0చగలిగిన దానికన్నా దేవుడు నాకు ఎక్కువగా, సరిపోయేంతగా ఇచ్చాడు' అన్నారు. 'నేను ఇక్కడే ఉండాలని ఆయన కోరుకుంటున్నారని నూటికి నూరు శాతం నమ్మకంతో చెప్పగలను. ఆయన అనుగ్రహం అడుగడుగునా నాపై ఉంటుంది. ఎన్ని లోటు పాట్లు ఉన్నా భగవంతుడు మనకు విజయాలను అందిస్తూనే ఉన్నాడు. సరిహద్దును సురక్షితంగా ఉంచడానికి, వాషింగ్టన్ నిర్లక్ష్యపు ఖర్చులను నియంత్రించడానికి, అధికారాన్ని తిరిగి 'వీ ద పీపుల్'కు తిరిగి ఇవ్వడానికి మా పోరాటాన్ని కొనసాగించడానికి నేను ఎదురుచూస్తున్నాను అన్నారు.



## ఎల్ఎంవి లైసెన్స్ ఉన్నవారు లైట్ ట్రాన్స్ పోర్ట్ వెహికల్ నడపొచ్చు

న్యూఢిల్లీ : లైట్ మోటర్ వెహికల్స్ (ఎల్ఎంవి) డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారు లైట్ ట్రాన్స్ పోర్ట్ వెహికల్ (7,500 కిలోల కంటే తక్కువున్న) వాహనాలు నడపొచ్చని సుప్రీంకోర్టు మరోసారి తేల్చి చెప్పింది. ఎల్ఎంవి లైసెన్స్ హౌల్డర్లు లైట్ ట్రాన్స్ పోర్ట్ వెహికల్ నడిపడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగినట్లు ఎలాంటి డేటా లేదని పేర్కొంది. అందువల్ల గతంలో ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు సుప్రీంకోర్టు ఆదేశాల్లో పేర్కొంది. 2017 లో ముకుంద్ దేవాంగన్ వర్సెస్ ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ కేసులో ఎల్ఎంవి లైసెన్స్ హౌల్డర్లు లైట్ టాన్స్ పోర్ట్ వెహికల్ నడిపేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. ఈ తీర్పున పున: సమీక్షించాలని పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ హృషికేష్ రారు, జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ పంకజ్ మిథాల్, జస్టిస్ మనోశ్ మిశ్రాలతో కూడిన ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం బుధవారం తీర్పు వెలువరించింది. ధర్మాసనం తరపున జస్టిస్ హృషికేశ్ రారు 126 పేజీల తీర్పును వెలువరించారు. ప్రధానంగా మోటర్ వెహికల్ (ఎంవి) యాక్ట్ లోని పలు అంశాలను ప్రస్తావిస్తు నాలుగు ప్రధాన అంశాలను పొందుపరిచారు.

## కోర్టుల్లో మీ శక్తిని వృథా చేసుకోవద్దు

న్యూఢిల్లీ : ఎన్నికల గుర్తు 'గడియారం' కోసం న్యాయ పోరాటానికి దిగిన ఎన్సీపీ వైరి వర్గాలకు సుప్రీంకోర్టు హితోపదేశం చేసింది. కోర్టుల్లో శక్తిని వృథా చేసుకోవద్దని, ఓటర్ల మనసు గెలవడంపై దృష్టి సారించాలని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన ధర్మాసనం సూచించింది. గడియారం గుర్తును, ఎన్సీపీ వ్యవస్థాపకుడు శరద్ పవార్ పేరును అజిత్ పవార్ వర్గం దుర్వినియోగం చేస్తోందని, దానిని నివారించాలని కోరుతూ శరద్ పవార్ వర్గం దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా ధర్మాసనం అజిత్ పవార్ వర్గానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. గడియారం గుర్తు వివాదం కోర్టులో పెండింగ్‌లో ఉందన్న విషయాన్ని మరాఠీ పత్రికలతో సహా వివిధ వార్తా పత్రికల్లోనూ డిస్‌క్లైమర్‌గా ప్రచురించాలని తెలిపింది. కోర్టు ఉత్తర్వు వెలువడిన 36 గంటల్లోగా దీనిని అమలు చేయాలని స్పష్టం చేసింది. అంతకుముందు శరద్ పవార్ వర్గం తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి....గడియారం గుర్తు వివాదం కోర్టులో పెండింగ్ ఉందన్న విషయాన్ని అజిత్ పవార్ వర్గం వారి కరపత్రాలు, పోస్టర్లు, ప్రకటనల్లో ప్రచురించడంలేదని ఆరోపించారు. సుప్రీంకోర్టు ఈ విషయమై మార్చి 19న ఇచ్చిన ఆదేశాలను అజిత్ పవార్ వర్గం ఉల్లంఘించిందని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. గడియారం గుర్తును ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో అజిత్ పవార్ వర్గం వినియోగించకుండా నిరోధించాలన్న విజ్ఞప్తిని ధర్మాసనం తోసిపుచ్చింది.

ఎన్నికల ప్రక్రియ మధ్యలో న్యాయస్థానం జోక్యం చేసుకోవడం తగదని పేర్కొంది. గడియారం గుర్తు డిస్‌క్లైమర్ ప్రచురణ విషయమై ధర్మాసనం ఆదేశాల అమలుపై అజిత్ పవార్ వర్గం హామీ ఇవ్వాలని కోరింది.




## ఇజ్రాయిల్ చట్టాలపై ఫ్రాన్స్ విచారం


పాలస్తీనా శరణార్థుల కోసం యునైటెడ్ నేషన్స్ రిలీఫ్ అండ్ వర్క్స్ ఏజెన్సీ(యు.ఎన్.ఆర్.డబ్ల్యూ.ఏ)ని నిషేధించడానికి ఇజ్రాయిల్ చేసిన రెండు చట్టాలపై ఫ్రాన్స్ విచారం వ్యక్తం చేసింది. ఈ మేరకు యుఎన్ లో ఫ్రాన్స్ శాశ్వత ప్రతినిధి అయిన నికోలస్ డి రివియర్ ప్రకటన చేశారు. ఇజ్రాయిల్ చట్టాల అమలు గాజాలోని మానవతా పరిస్థితిపై తీవ్ర పరిణామాలను కలిగిస్తుందన్నారు. తన అంతర్జాతీయ బాధ్యతలను పాటించాలని ఇజ్రాయిల్‌కు ఫ్రాన్స్ పిలుపునిచ్చిందన్నారు. యు.ఎన్.ఆర్.డబ్ల్యూ.ఏకి ఇజ్రాయిల్ మద్దతును పునరుద్ఘాటిస్తుందని ఫ్రాన్స్ కోరింది. గాజా, ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లోని పాలస్తీనియన్లకు కీలకమైన మానవతా సేవలను అందించే సంస్థను నిషేధించడానికి ఇజ్రాయిల్ చట్టసభ సభ్యులు ఓటు వేసిన తర్వాత యు.ఎన్.ఆర్.డబ్ల్యూ.ఏతో సంబంధాలను తెంచుకోవాలనే నిర్ణయాన్ని ఇజ్రాయెల్ నవంబర్ 4న యుఎన్ కు అధికారికంగా తెలియజేసింది.

## ఐక్యరాజ్య సమితిలో పాకిస్తాన్ తీరుపై భారత్ విమర్శలు

న్యూయార్క్ : అసత్యాలు, తప్పుడు ప్రచారానికి పాల్పడేందుకు పాక్ ప్రతినిధి బృందం మరోసారి ఐక్యరాజ్య సమితి ఉన్నత వేదికను ఉపయోగించుకుందని భారత్ తీవ్రంగా విమర్శించింది. జమ్మూ కాశ్మీర్ అంశాన్ని పాకిస్తాన్ మరోసారి ఈ వేదికపై లేవనెత్తడంపై భారత్ తీవ్రంగా ప్రతిస్పందించింది. పార్లమెంట్ సభ్యుడు రాజీవ్ శుక్లా మాట్లాడుతూ, పాక్ ప్రతినిధి బృందానికి ఇదొక అలవాటుగా మారిపోయిందని, భారత్ గురించి తప్పుడు, అసత్య సమాచారం వ్యాప్తి చేస్తోందని విమర్శించారు.

ఇటువంటి అసత్యపు ప్రామాణికాలతో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీయాలని చూస్తోందని విమర్శించారు. ఐక్యరాజ్య సమితిలోని గ్లోబల్ కమ్యూనికేషన్స్ విభాగం చేపట్టే కార్యకలాపాలు, చొరవలకు భారత్ మద్దతు వుంటుందని శుక్లా పునరుద్ఘాటించారు.

## 'పిఎం విద్యా లక్ష్మి'కు ఆమోదం



న్యూఢిల్లీ : ఉన్నత విద్యా సంస్థల్లో చేరే ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఆర్థిక సహాయం చేసేందుకు 'పీఎం విద్యాలక్ష్మి' పథకానికి కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రి వర్గం సమావేశం జరిగింది. ఈ సమావేశం వివరాలను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ విలేకరులకు వెల్లడించారు. పిఎం విద్యాలక్ష్మి పథకం కింద ఉన్నత విద్యాసంస్థల్లో అడ్మిషన్లు పొందిన వారు ఆయా సంస్థల్లో చదువుకునేందుకు 'విద్యా లక్ష్మి పథకం' ద్వారా రుణాలు పొందవచ్చన్నారు. ఈ రుణాలకు కొలేటరల్, గ్యారంటర్ అవసరం లేదని అన్నారు. దేశవ్యాప్తంగా 860 ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ హామీతో రూ.7.50 లక్షల వరకూ రుణం పొందవచ్చు. రుణంలో 75 శాతం బ్యాంకులకు కేంద్రం గ్యారెంటీ ఇస్తుంది. ఈ పథకం కింద ఏటా గరిష్టంగా 22 లక్షల మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతారని తెలిపారు. వార్షిక కుటుంబ ఆదాయం రూ.8 లక్షల వరకూ ఉన్నవారికి ఈ పథకం వర్తింపజేయనున్నారు. పిఎం విద్యా లక్ష్మి పోర్టల్ ద్వారా విద్యార్థులు నేరుగా రుణాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

ఆస్ట్రేలియా: 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియాపై నిషేధం కోసం ప్రభుత్వం చట్టం చేస్తుందని ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంథోనీ అల్బనీస్ గురువారం వెల్లడించారు. ఈ విధానం ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందని ప్రభుత్వం చెబుతోంది. సోషల్ మీడియా తమ పిల్లలకు హాని చేస్తోందన్నారు. ఆన్?లైన్ నుంచి పిల్లలను రక్షించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అల్బనీస్ మీడియా సమావేశంలో తెలిపారు. ఈ ఏడాది పార్లమెంట్‌లో చట్టం ప్రవేశపెట్టబడుతుందని, చట్టసభ సభ్యులు ఆమోదించిన 12 నెలల తర్వాత చట్టాలు అమల్లోకి వస్తాయని ఆయన తెలిపారు. చట్టం అమలును ఆస్ట్రేలియాకు చెందిన ఈ–సేఫ్టీ కమిషనర్ పర్యవేక్షిస్తారని ప్రధాని అల్బనీస్ పేర్కొన్నారు. తల్లిదండ్రుల సమ్మతి ఉన్నా వినియోగదారులకు(పిల్లలకు) ఎలాంటి మినహాయింపులు ఉండవన్నారు. 16 ఏళ్లలోపు పిల్లలు తమ సైట్లను యాక్సెస్ చేయకుండా నిరోధించడానికి సోషల్?మీడియా తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. యువ యూజర్లకు ఎలాంటి జరిమానాలు ఉండవని, అయితే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ మాత్రం నిబంధనలు పాటించకపోతే.. తర్వాత జరిగే తీవ్ర పరిణామాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.



# నాన్‌వెజ్ వల్ల ఇన్ని సమస్యలు వస్తాయా?



ప్రతి రోజూ నాన్ వెజ్ తింటే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. ప్రతి రోజూ నాన్ వెజ్ ఐటెమ్స్ తినే వారిలో ఖచ్చితంగా కొన్ని వ్యాధులు వస్తాయట. ఆహార అలవాట్లు.. శరీర ఆరోగ్యం మీదనే కాకుండా.. మానసిక ఆరోగ్యం మీద కూడా ప్రభావం చూపిస్తుంటాయి. రోజూ ఫాస్ట్ ఫుడ్స్, లేదా మాంసం తినే వారిలో సాధారణంగా డయాబెటీస్, బీపీ, క్యాన్సర్, ఊబకాయం, కొలెస్ట్రాల్ వంటి సమస్యలు వస్తాయి. అంతేకాదు మతి మరుపు కూడా వచ్చే అవకాశం ఉందట. ప్రతిరోజూ మాంసం తినే వారిలో వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. ఎలా అనుకుంటున్నారా? ఆస్ట్రేలియాలోని బాండ్ యూనివర్శిటీలో 438 మంది వ్యక్తులపై పరిశోధన చేశారు ఆరోగ్య నిపుణులు. ఆహారపు అలవాట్లు జ్ఞాపకశక్తిపై ఎలా పని చేస్తున్నాయో తెలుసుకున్నారు. ఈ అధ్యయనం 438 మంది కొనసాగితే అందులో 108 మందికి అల్జీమర్స్ వ్యాధి వచ్చినట్టు తేలిందట. దీని ప్రకారం ఎక్కువగా నాన్ వెజ్ తింటే వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వస్తుంది అంటున్నారు నిపుణులు. అంటే ఇంట్లో మనుషులను కూడా గుర్తించలేని పరిస్థితి కూడా వస్తుందట. ప్రతిరోజూ మాంసం తినేవారిలో అధిక బరువు, హై కొలెస్ట్రాల్, డయాబెటీస్, బీపీ, ఫ్యాటీ లివర్, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం మరింత ఎక్కువ ఉంటుందట. ఈ సమస్యలు మాత్రమే కాదు ప్రతి రోజూ నాన్ వెజ్ తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు కూడా వస్తాయట. రోజూ పండ్లు, కూరలు, గింజలు తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు అసలు కనిపించడం లేదని పరిశోధనలో తేలిందట. మాంసాహారాలు ఎక్కువగా తీసుకుంటే నరాల సమస్యలు వస్తాయి సో స్కిప్ చేయండి. ఎక్కువగా తినకుండా లిమిట్ గా తినడం వల్ల ఈ సమస్యల నుంచి బయటపడవచ్చు. అతి సర్వత్రా వర్జయేత్. సో మితంగా తిని ఆరోగ్యంగా ఉండండని సలహా ఇస్తున్నారు నిపుణునలు.

# పెరుగు వల్ల ఇన్ని ప్రయోజనాలు ఉంటాయా?



పేగులకు మంచిది: పెరుగు లోని ప్రోబయోటిక్స్ పేగులు బాగా పనిచేయడానికి సహాయపడుతుంటాయి. కడుపు ఉబ్బరాన్ని తగ్గించే శక్తి కూడా ఈ పెరుగుకు ఉంటుంది. మానసిక ఒత్తిడి: పెరుగులోని యాంటీఆక్సిడెంట్లు, మంచి కొవ్వులు, ప్రోబయోటిక్‌లు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. ఒత్తిడిని కలిగించే కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తిని పెరుగు తగ్గిస్తుంది. ఈ హార్మోన్ నియంత్రణలో ఉంటే బరువు తగ్గుతుంటారు. జ్ఞాపకశక్తి మెరుగుదల: జ్ఞాపకశక్తిని పెంచుకోవాలనుకుంటే ప్రతిరోజూ పెరుగు తినాలి అంటున్నారు నిపుణులు. పెరుగులోని కాల్షియం, విటమిన్ డి జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి సహాయం చేస్తుంది. చర్మ సంరక్షణ: పెరుగు తినేవారి చర్మం పొడిబారకుండా ఉంటుంది. తేమ వల్ల యవ్వనంగా కనిపిస్తారు కూడా. దురద ఉంటే కూడా పెరుగు తినడం వల్ల ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చు అంటున్నారు నిపుణులు. పెరుగులోని జింక్, విటమిన్ సి, కాల్షియం చర్మానికి ఎంతో మేలు చేస్తుంటాయి. ఎముకలు, దంతాల బలం : ఎముకలు, దంతాలను బలోపేతం చేస్తుంది ఈ పెరుగు. వీటికి అవసరమైన ఫాస్పరస్, కాల్షియం లు కూడా ఇందులో ఉంటాయి. దీన్ని ప్రతిరోజూ తినడం వల్ల దంతాలు చాలా స్ట్రాంగ్ గా ఉంటాయి. ఎముకలను కూడా బలోపేతం చేయడం వల్ల కీళ్లనొప్పులు రాకుండా నిరోధించుకోవచ్చు. బిపి %డ% షుగర్ నియంత్రణ: పెరుగులోని పోషకాలు సులభంగా జీర్ణం అవడానికి కూడా ఈ పెరుగు ఉపయోగపడుతుంది. దీనిలోని ప్రోటీన్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. పెరుగులో ఉండే మెగ్నీషియం అధిక రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యం: ప్రతిరోజూ పెరుగు తీసుకునే వారికి కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి అంటున్నారు నిపుణులు. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. మెదడుకు మంచిది: పెరుగులో ఉండే ప్రోటీన్ మెదడు కణాల పెరుగుదల , నిర్వహణకు సహాయపడుతుంది అంటున్నారు నిపుణులు. పెరుగు, పంచదార రెండింటినీ కలిపి తింటే మెదడుకు మంచిదట. ఎందుకంటే పెరుగుతో పాటు పంచదార తిన్నప్పుడు లభించే గ్లూకోజ్ మెదడు శక్తిని పెంచడానికి మరింత సహాయపడుతుంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది పెరుగు. ఇందులోని టైరోసిన్ వంటి అమైనో ఆమ్లాలు మెదడులో డోపమైన్, సెరోటోనిన్, నోర్‌పైన్‌ఫ్రైన్ వంటి హార్మోన్‌లను నియంత్రిస్తాయి.

# గుండెపోటుకు గురికాకూడదనుకునే వారు వీటిని అలవాటు చేసుకోవాల్సిందే



ప్రస్తుత రోజుల్లో గుండెపోటు అనేది సర్వసాధారణమైపోయింది. ఇంతకుముందు ఈ సమస్య పెద్దవారిలో మాత్రమే కనిపించేది. కానీ, ఇప్పుడు యువత కూడా దీని బారిన పడుతున్నారు. ఎవరైనా డ్యాన్స్ చేస్తున్నప్పుడు, లేదా ఏదైనా పని చేస్తున్నప్పుడు, మాట్లాడుతున్నప్పుడు ఎవరైనా పడిపోయారని మీరు తరచుగా వినే ఉంటారు. అలాంటి వారు కార్డియాక్ అరెస్ట్ కారణంగా మరణిస్తారు. వీటన్నింటికీ ప్రధాన కారణం ధమనులలో ఫలకం అడ్డుపడటం. దీని కారణంగా రక్తం గుండెకు చేరదు. శరీరంలో ఆక్సిజన్ కొరత ఉంటుంది. ఈ పరిస్థితిలో గుండెపోటు లేదా గుండె ఆగిపోయే ప్రమాదం పెరుగుతుంది. ఈ పరిస్థితులన్నింటినీ నివారించడానికి, మీ జీవనశైలిలో కొన్ని మార్పులు అవసరం. అందుకోసం ఈ అలవాట్లను అలవాటు చేసుకోండి. కొలెస్ట్రాల్ లేదా ఫలకం ధమనులను అడ్డుకోవడం వల్ల గుండెపోటు లేదా కార్డియాక్ అరెస్ట్ సంభవిస్తుంది. కొలెస్ట్రాల్ పెరగడానికి అతి పెద్ద కారణం అనారోగ్యకరమైన ఆహారం. ఈ పరిస్థితిలో, మీరు గుండె సంబంధిత సమస్యలను నివారించాలనుకుంటే ఈ రోజు నుండి అనారోగ్యకరమైన ఆహారం లేదా ప్రాసెస్ చేసిన, ప్యాక్ చేసిన ఆహారాన్ని తినడం మానేయండి. వాటికి బదులుగా పచ్చి ఆకు కూరలు, పప్పులు, తృణధాన్యాలు, తాజా పండ్లు, గుడ్లు వంటి తాజా ఇంట్లో తయారు చేసిన ఆహారాన్ని తినండి. ధమనులలో ఫలకం పేరుకుపోకుండా నిరోధించడానికి, మీరు రోజూ వ్యాయామం చేయడం ముఖ్యం. ప్రతిరోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం చేయాలి. దీని కోసం ప్రతిరోజూ సైకిల్, ఈత, పరుగు, నడక, శక్తి శిక్షణ చేయండి. ధూమపానం ఊపిరితిత్తులకు మాత్రమే హాని చేస్తుందని అనుకుంటే అది తప్పు. అది గుండెకు కూడా హాని చేస్తుంది. సిగరెట్ పొగ నుండి విడుదలయ్యే రసాయనాలు ధమనులలో పొరను ఏర్పరుస్తాయి. దీని వలన ధమనులు నిరోధించబడతాయి. ఈ రోజుల్లో, ఒత్తిడి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగంగా మారుతోంది. ఇది ధమనులలో వాపును కలిగిస్తుంది. దీని వలన ధమనులు ఉబ్బడం అలాగే నిరోధించబడతాయి. ఒత్తిడి కారణంగా శరీరంలో 1500 రసాయనాలు విడుదలవుతాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈ పరిస్థితిలో, ఒత్తిడిని నియంత్రించడానికి ప్రశాంతంగా ఉండండి. కోపం తెచ్చుకోకండి. ప్రతిరోజూ యోగా, ప్రాణాయామం, ధ్యానం చేయండి. మీరు మీ హృదయాన్ని ప్రేమిస్తే మద్యానికి దూరంగా ఉండండి. ఆల్కహాల్ కొలెస్ట్రాల్, రక్తపోటు రెండింటినీ పెంచుతుంది. కాబట్టి, గుండె ఆరోగ్యంగా ఉండటానికి దాని వినియోగాన్ని నివారించండి. మీ బరువును అదుపులో ఉంచుకోండి. అధిక బరువు కొలెస్ట్రాల్, అధిక రక్తం, అధిక షుగర్‌కి అతి పెద్ద కారణంగా పరిగణించబడుతుంది. కాబట్టి దానిని అదుపులో ఉంచండి. దీని కోసం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. అలాగే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి.

# ఈ నీరు అమృతంతో సమానం!



ప్రస్తుత కాలంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలి వల్ల శరీరంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వాటిలో ముఖ్యంతో వయసుతో సంబంధం లేకుండా వచ్చే స్థూలకాయం ఒకటి. ఊబకాయాన్ని తగ్గించుకోవడానికి మంచి ఆహారం, వ్యాయామమే మార్గం. అంతేకాకుండా కొన్ని ఇంటి చిట్కాలను పాటించడం వల్ల బరువు తగ్గొచ్చని మన పెద్దలు చెబుతున్నారు. బరువు తగ్గడానికి, ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగితే.. నిమ్మ, తేనె: ఒక గ్లాసు నీటిలో సగం నిమ్మకాయ, ఒక చెంచా తేనె, చిటికెడు ఎండుమిర్చి వేసి తినాలి. నల్ల మిరియాలలో పైపెరిన్ అనే మూలకం ఉంటుంది. ఇది శరీరంలో కొత్త కొవ్వు కణాలు పేరుకుపోవడానికి అనుమతించదు. నిమ్మకాయలో ఉండే ఆస్కార్బిక్ యాసిడ్ శరీరంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. శరీరం నుండి విషపూరిత మూలకాలను తొలగించడంలో సహాయపడుతుంది. సోంపు నీరు: 6-8 సోంపు గింజలను ఒక కప్పు నీటిలో ఐదు నిమిషాలు మరిగించాలి. దీన్ని వడపోసి ఉదయం ఖాళీ కడుపుతో వేడి వేడిగా తాగాలి. ఇది అధిక ఆకలి సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. అంతేకాకుండా తినాలనే కోరికను తగ్గిస్తుంది. ఇది శరీరంలోని మురికిని శుభ్రపరుస్తుంది. మూత్రవిసర్జన, చెమట అధికంగా వచ్చేలా ప్రేరేపిస్తుంది. జీలకర్ర నీరు: జీలకర్ర నీటిని తాగడం వల్ల స్థూలకాయం త్వరగా తగ్గుతుంది. ఇందులో క్యుమినాల్డిహైడ్, థైమోక్వినోన్ వంటి సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. ఆర్థరైటిస్ , కీళ్ల నొప్పులు వంటి పరిస్థితులు ఉంటే, చికాకు, వాపును తగ్గించడంలో జీలకర్ర నీరు ప్రభావవంతంగా ఉంటుంది. మెంతి గింజల నీరు: మెంతి నీరు తాగడం వల్ల స్థూలకాయం తగ్గడమే కాకుండా మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. రక్తంలో గ్లూకోజ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో మెంతులు సహకరిస్తాయి. మెంతి నీటిని తయారు చేయడానికి, ముందుగా 1 టీస్పూన్ మెంతి గింజలను 1 గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టండి. దీని తరువాత, ఉదయం నిద్రలేచిన తర్వాత, ఈ నీటిని వడపోసి ఖాళీ కడుపుతో తాగాలి.

# అలాంటివారు ఈ పండు తినకండి!



జామ పండు.. పేదల ఆపిల్ గా పేరు దక్కించుకున్న జామ పండు అన్ని సీజన్లో విరివిగా లభిస్తుంది. దానిమ్మ పండ్లతో పోల్చుకుంటే ఖర్చు కూడా చాలా తక్కువ. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు కూడా జామ పండును ఎంతో ఇష్టంగా తింటారు. జామపండు పోషకాలకు నిలయం అని చెప్పవచ్చు. ఇకపోతే జామ పండు తినడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా లభిస్తాయి.. అయితే కొంతమందికి జామపండు పడదు. కొంతమందికి సైడ్ ఎఫెక్ట్స్ కూడా వస్తాయి. ఇంకొంతమంది ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారు.
ఇకపోతే ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు జామ పండు తినకూడదో ఇప్పుడు చూద్దాం. జామ పండు చలికాలంలో తింటే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఇందులో ఉండే విటమిన్ సి ఇమ్యూనిటీ పవర్ ను పెంచుతుంది. జామ పండు తినడం వల్ల రక్తపోటు తగ్గడంతో పాటు గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. జామ పండులో ఉండే విటమిన్ ఏ కంటి ఆరోగ్యాన్ని పెంచుతుంది. అలాగే శరీరానికి కావలసిన విటమిన్ డి కూడా లభిస్తుంది. ఇన్ని పోషకాలు ఉన్న జామ పండు కి కొంత మంది దూరంగా ఉండాలి. అలర్జీ సమస్యలతో బాధపడేవారు జామపండు తినకపోవడం మంచిది. అలాగే చర్మవ్యాధులు, శ్వాసకోశ వ్యాధులతో బాధ పడే వారు కూడా జామపండు తినకూడదు. జామ పండు తింటే చర్మం పై దద్దుర్లు, మంట, వాపు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమస్యలు ఉన్నవారు జామపండుకు దూరంగా ఉండటమే మేలు అని నిపుణులు చెబుతున్నారు. అలాగే గ్యాస్ట్రిక్, ఎసిడిటీ వంటి సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండాలి. జామ పండు జీర్ణం అవ్వడానికి ఎక్కువ సమయం పడుతుంది కాబట్టి జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండటమే మంచిది.

# తొక్కే కదా అని తీసి పారేయకండి..!

నారింజ పండు తొక్కలతో ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. నారింజ పండు తొక్కలు యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ సెప్టిక్ వంటి గుణాలు కలిగి ఉంటాయి.నారింజ పండు తొక్కలతో ఒత్తిడి, మలబద్ధకం తగ్గుతుంది. క్యాన్సర్, గుండె జబ్బుల దోహదపడుతుంది. జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గుతాయి. శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.నారింజ పండు తొక్కను గాయాలు, ఇన్‌ఫెక్షన్‌కు గురైన శరీర భాగాలపై రాయటం వల్ల ఆయా సమస్యలు త్వరగా తగ్గుతాయి. నారింజ పండు తొక్కలో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్లే గాయాలు, ఇన్‌ఫెక్షన్లు త్వరగా మానిపోతాయి. క్యాన్సర్లకు వ్యతిరేకంగా పోరాడే గుణాలు నారింజ పండు తొక్కలో ఉంటాయి. శరీరంలో ఉండే క్యాన్సర్ కణాలను నాశనం చేసే శక్తి ఆ తొక్కలోని పాలీమిథాక్సీఫ్లేవోన్స్ అనబడే ఫ్లేవనాయిడ్లలో ఉంటాయి. అందువల్ల నారింజ పండు తొక్కను ఏదో ఒక రూపంలో తీసుకుంటే క్యాన్సర్లు రాకుండా అడ్డుకుంటుంది. నారింజ పండు తొక్కలో 61 నుంచి 69 శాతం వరకు ఫైబర్ ఉంటుంది. అందులో 19 నుంచి 22 శాతం వరకు సాల్యుబుల్ ఫైబర్ ఉంటుంది. ఇది మన శరీరానికి ఎంతో అవసరం. జీర్ణ సమస్యలు ఉన్నవారికి ఈ ఫైబర్ ఎంతగానో మేలు చేస్తుంది. నారింజ పండు తొక్కలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల గుండె జబ్బులు, అల్జీమర్స్, డయాబెటిస్ వంటి వ్యాధులు రాకుండా ఉంటాయి. అలాగే, ఈ నారింజ తొక్కతో చర్మ సమస్యలను కూడా నయం చేసుకోవచ్చు. మొటిమల సమస్య ఉన్నవారు వాటిపై నారింజ పండు తొక్కలను నిత్యం మర్దనా చేస్తుంటే ఆ సమస్య నుంచి విముక్తి పొందవచ్చు. నిద్రనిద్రలేమితో బాధపడేవారు నారింజ తొక్క వల్ల ఆ సమస్య నుండి ఉపశమనం పొందవచ్చు. నారింజ తొక్క నీటిలో వేసి ఆ నీటిని మరగబెట్టి తాగాలి. ఇలా క్రమం తప్పకుండా తాగడం వల్ల రాత్రివేళల్లో సుఖమైన నిద్ర లభిస్తుంది. నారింజ తొక్కను చక్కెర, నిమ్మకాయతో కలిపి తింటే ఆరోగ్యానికి మంచిది.

# పడుకునే ముందు వాము నీటిని తాగితే ఇన్ని లాభాలా?

వామును మెత్తటి పౌడర్‌గా చేసుకుని నిల్వ చేసుకోవాలి. పంటి నొప్పితో ఇబ్బంది పడుతున్నవారు.. అర టీ స్పూన్ వాము పౌడర్, కొద్దిగా ఆలివ్ ఆయిల్, గోరువెచ్చని నీటితో కలిపి తాగితే, పంటి నొప్పిని తగ్గిస్తుంది. అంతేకాదు..నోటి దుర్వాసన కూడా దూరమవుతుంది. గోరువెచ్చని నీటిలో వాము పౌడర్ కలిపి తాగడం వల్ల నెలసరి సమయంలో మహిళలు ఎదుర్కొనే తిమ్మిర్లు, కడుపు నొప్పిని దూరం చేస్తుంది. పొత్తి కడుపు తగ్గుతుంది. ఇలా క్రమంగా వాము వాటర్ తాగుతూ ఉంటే.. బరువు కూడా తగ్గుతారు. ఇందుకోసం వాము పొడి లేదంటే, వాముని నేరుగా కూడా తీసుకోవచ్చు. వాములో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల శ్వాస కోస వ్యాధులు రాకుండా ఉంటాయి. ఒక వేళ జలుబు, దగ్గు, కఫం లాంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ నీటిని తాగడం వల్ల అవి తగ్గుముఖం పడతాయి. రాత్రి పడుకునే ముందు ఇలా గోరువెచ్చని నీటిలో వాము పౌడర్‌ని కలిపి తాగడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. సాధారణంగా కడుపు ఉబ్బరం, త్రేన్పులు, జీర్ణ సమస్యల్ని దూరం చేయడంలో ఈ వాము వాటర్ బాగా హెల్ప్ చేస్తాయి. వాముని కప్పున్నర నీటిలో వేసి మరిగించి కప్పు అయ్యే వరకూ ఉంచాలి. దీనిని ఫిల్టర్ చేసి రెగ్యులర్‌గా తీసుకుంటే బరువు తగ్గుతారు. పిల్లలకు అరుగుదల సరిగ్గా లేకపోయినా, పెద్దలు గ్యాస్ లాంటి వాటితో బాధ పడుతున్నా వాము ఔషధంగా పనిచేస్తుంది. వాముతో జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది.

# మహమ్మద్ జానీ మియా పార్థివ దేహానికి నివాళులు మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు.



మాడ్గులపల్లి/ నల్గొండ/ నవంబర్ 7:( మాడుగుల పల్లి మండలం చిరుమర్తి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మహమ్మద్ సలీం తండ్రి అయిన మహమ్మద్ జానీ మియా వయస్సు 75 సంవత్సరాలు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు ఉదయాన్నే స్వర్గస్తులైనారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే & బీఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరవ శ్రీ నల్లమోతు భాస్కర్ రావు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి అనంతరం కుటుంబ సభ్యులను కలిసి వారిని పరామర్శించారు వారి వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, జడ్పీ కో ఆప్షన్ మాజీ మెంబర్ ఎం.డి మోషన్ అలీ, బీఆర్ఎస్ పార్టీ రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు మిరియాల మధుసూదన్ రావు, మాజీ సర్పంచ్లు వెంకటాచారి, అఫ్జల్, నాయకులు నక్క సైదులు, కుమ్మరి సందీప్, నాగాచారి రహీం, హైమద్, సత్తిరెడ్డి, భరత్ శంకరాచారి, శ్రీను తదితరులు ఉన్నారు.

# రోడ్లను కళ్ళాలుగా మార్చి ధన్యాన్ని పోసి వాహనదారుల ప్రాణాలు తీయొద్దు జిల్లా ఎస్పీ .

- రావుల గిరిధర్ ఐపిఎస్
- రైతులు రోడ్లపై ధాన్యాన్ని పోసి వాహనదారులకు ఇబ్బందులు కలిగించొద్దులి
- రోడ్డు ప్రమాదాల నివారణకు రైతులు బాధ్యత వహించాలి
- జిల్లా రైతులకు ఎస్పీ సూచన



వనపర్తి జిల్లా ప్రతినిధి వనపర్తి నవంబర్ - 7: రోడ్లపై ధాన్యాన్ని పోసి నల్ల కవర్ కప్పడం వల్ల ధాన్యం కుప్పలు కనపడక ధాన్యము కుప్పకు ఢీకొని చనిపోయిన సంఘటనలు చాలా చోటు చేసుకున్నాయి. మన జిల్లాలో జరిగి రోడ్డు ప్రమాదాల నివారణ గురించి రోడ్లపై ధాన్యాన్ని పోయవద్దని, ప్రమాదాలకు కారణం కావద్దని రైతులను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... రోడ్లపై ధాన్యం పోసి కల్లాలుగా మార్చడం వల్ల వాహనదారులు రాత్రి సమయాలలో గమనించక ప్రమాదాలు జరిగి చనిపోతున్నారు. బావుల దగ్గర ఇండ్ల వద్ద లేదా సొంత పొలాల్లో ఇతర ప్రదేశాలలో ధాన్యం పోయడానికి ప్రత్యేకంగా కళ్ళాలను ఏర్పాటు చేసుకోవాలి. నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి వాహన దారులకు ఇబ్బంది కలిగించి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దని రైతులను కోరారు. రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని వాహనదారులు వాటిని ఢీకొని చనిపోవడం జరుగుతుంది. రోడ్లపై ధాన్యం పోయవద్దని పోలీస్ అధికారులు సిబ్బంది కూడా రైతులకు విధిగా అవగాహన కల్పించాలని సూచించారు. ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా పోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందుకు రైతులు ప్రజలు సహకరించాలని ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలి

- రిటైర్డ్ ఎంప్లాయిస్ కు 2017 పే స్కేల్ చేయాలి



మిర్యాలగూడ ప్రతినిధి// నవంబర్ 7: తెలంగాణ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులకు సామాన్య ప్రజల మాదిరిగానే వారి యొక్క స్తోమతను బట్టి ప్రభుత్వ పథకాలను అందజేయాలని, రిటైర్డ్ ఎంప్లాయిస్ లో చాలామంది ఇప్పటికీ పూటగడవని వాళ్ళు కూడా ఉన్నారని, ఎంతోమంది కిరాయి ఇండ్లలో నివాసం ఉంటున్నారని చివరి రోజులలో కిరాయి ఇండ్లలో చనిపోతే ఇంటి ఓనర్లు రోడ్డున పడివేసే పరిస్థితులు మనం ఎన్నో చూశామని కావున మాలో చాలామంది పేదవారు ఉన్నందున వారిని గుర్తించి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని, మా యొక్క రిటైర్డ్ ఎంప్లాయిస్ లో పేదవారిని గుర్తించి ప్రభుత్వ పథకాలైన రేషన్ కార్డు ఆసరా పింఛన్లు కూడా ఇప్పించాలని అందుకు స్థానిక ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి కృషి చేయాలని కోరారు. రిటైర్డ్ ఎంప్లాయిలకు 2017 పే స్కేల్ ఆర్ పి ఎస్ లను చేయాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ వర్కింగ్ ప్రెసిడెంట్ హమీద్ అలీ, అధ్యక్షులు మజ్హారుద్దీన్, ప్రధాన కార్యదర్శి ఎల్ కె రెడ్డి, జాయింట్ సెక్రెటరీ గోపయ్య, రాష్ట్ర కార్యదర్శి శంకరయ్య, నందం, డివిజన్ సెక్రెటరీ కృష్ణయ్య లతోపాటు సుమారు 150 మంది రిటైర్డ్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ/ నవంబర్ 7 డివిజన్ ప్రతినిధి : కొండ మల్లేపల్లి మండల పరిధిలోని పెండ్లిపాకుల గ్రామం వద్ద ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ గురువారము ఆకస్మికంగా తనికి చేశారు. వరి ధాన్యం సేకరణ రికార్డుల ను పరిశీలించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన మైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు ఉంటే రైతులు తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి ముక్కమల్ల వెంకటయ్య గౌడ్ ఉట్కూరి వేమన్ రెడ్డి యుగంధర్ రెడ్డి కిన్నెర హరికృష్ణ బిక్కు నాయక్ హేమ్లా నాయక్ ఏ ఈ ఓ డిటిసిఎస్ శ్రీనివాస్ గౌడ్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపద్బాంధవుడు బట్టు శ్రీనివాస్.. ప్రజా సేవలో ముందడుగు.

- ప్రజా ప్రభుత్వంలో.. ప్రజాసేవకుడిని నేను.



ఇబ్రహీంపట్నం డివిజన్ రంగారెడ్డి జిల్లా...ఈరోజు గురువారం యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు. శ్రీనివాస్ మత్స్యకారుల కుటుంబానికి చెందిన కందనమోని. మున్నయ్య భార్య కందనమోని. శోభ మరణించడంతో వారి కుటుంబానికి ఆర్థిక సహాయం క్రింద రూ 5000 లు ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి. భాస్కర్ గౌడ్ ,చెలమణి. బాలకృష్ణ, ఎ. రాజు యాదవ్, జకర్త .రవి ముదిరాజ్ ,వారి కుటుంబ సభ్యులు గుంటి. పుల్లమ్మ, గుంటి వెంకటేష్ ,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# సి ఎం సహాయనిధి పేదల పాలిట సంజీవిని పి ఏ సి చైర్మన్ ఎమ్మెల్యే గాంధీ.



కూకట్ పల్లి శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా 60 మంది లబ్ధిదారులకు (సి ఎం ఆర్ ఎఫ్) ద్వారా మంజూరైన 24,60,000/- ఇరవై నాలుగు లక్షల అరవై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబాలకి అందచేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతుల రాజేందర్ వీరపనేని శ్రీనివాస్ అష్రాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# డిసి ని కలిసిన తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు



కూకట్ పల్లి జిహెచ్ఎంసి సర్కిల్ 23 డిప్యూటీ కమిషనర్ వంశీ కృష్ణ ని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు తో పాటు జర్నలిస్టులు కలిసి సన్మానం చేశారు. జర్నలిస్టులు తెల్ల హరికృష్ణ , ఎర్ర యాకయ్య , మాణిక్ రెడ్డి, మారుతి, ఆకాంక్ష ఫౌండేషన్ అధ్యక్షులు చిట్నేడి వెంకట రామారావు లు పాల్గొన్నారు.

# నాటుసారా స్థావరాలపై ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారుల దాడులు



-వర్ధన్నపేటప్రతినిధి:జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఆఫీసర్ శ్రీ మురళీధర్ అదేశనుసారం ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ వర్ధన్నపేట పరిధిలోని రాయపర్తి మండలంలోని జయరాం తండ,సుభాష్ తండ,జ్జేతురాం తండ గ్రామ పరిసరాలలో నాటు సారాయి కేంద్రాలపై దాడులు నిర్వహించి మూడు కేసులు నమోదుచేసి 10 లీటర్ల నాటు సారాయి స్వాధీన పరచుకుని 850 లీటర్ల బెల్లం పానకం ధ్వంసము చేసి ఇట్టి దాడులలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ స్వరూప, ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ సరిత,సిబ్బంది టి వెంకటేష్,పి రమేష్ బాబు, సిఎచ్ రమేశ్ బాబు, వంశి, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్



యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, నవంబర్ 7 చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 03,వార్డు లింగోజిగూడెంలో యాదవ సోదరులకు ఆరాధ్య దైవమైనటువంటి శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం భూమి పూజ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బండమీది మల్లేష్,శ్రీమతి బత్తుల రాజ్యలక్ష్మి, నాయకులు రమణగోని శంకర్,ఊదరి నరసింహ, బండారి రామ్ రెడ్డి,బండమీది ఎల్లయ్య, బండారి నరసింహ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

# జె ఎన్ టి యు 4వ ఐ ఈ ఓ ఎం అంతర్జాతీయ సమావేశం.



కూకట్ పల్లి నె నాల్గోవ ఐ ఈ ఓ ఎం అంతర్జాతీయ సమావేశాన్ని జె.న్.టి.యు.లో ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జె.న్.టి.యు. రెక్టార్ విజయ్ కుమార్ రెడ్డి , ప్రిన్సిపాల్ నరసింహ రెడ్డి పాల్గొన్నారు..ఈ కార్యక్రమం 7వ తేది నుంచి 9 వరకు జరుగుతుంది.ఈ కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన తో ప్రారంభించిన అతిథులు. అధిక సంఖ్యలో పాల్గొని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వహికులు డా"మంజుర్ హుస్సేన్, డైరెక్టర్ డా"కుతుబ్దీన్ ,డా" సంజయ్ బివిఆర్ఐటి ప్రిన్సిపాల్,డా"అరవింద్ హితమ్ ప్రిన్సిపాల్ అన్నారు.. విద్యార్థులు అందరూ సాఫ్ట్వేర్ రంగంలో కి కాకుండా ఇండస్ట్రీలో కూడా రావాలని పిలుపునిచ్చారు.

# వివిధ శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే



నకిరేకల్ నియోజకవర్గం:- నవంబర్ 7 నకిరేకల్ మండలం చిట్యాల పట్టణంలో జరిగిన గుమ్మడి పాండురంగయ్య గారి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నార్కట్పల్లి పట్టణానికి చెందిన మేడబోయిన మల్లేష్ కుమారుడి లా నూతన పట్టు వస్త్రాల అలంకరణ మహోత్సవం కార్యక్రమానికి హాజరై ఆ చిన్నారిని ఆశీర్వదించారు మరియు సూర్యాపేట పట్టణంలో జరిగిన రోడ్డు వెంకన్న కుమార్తె వివాహ మహోత్సవానికి కార్యక్రమానికి హాజరైనారు నకిరేకల్ మండలం గోరింకలపల్లి గ్రామానికి చెందిన చెట్టుపల్లి జానయ్య కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# దుర్మార్గపు బిజెపి ప్రభుత్వాన్ని పారదోరాలి

- 6 గ్యారంటీలను అమలు చేయాలి
- మహాసభలో జూలకంటి రంగారెడ్డి





మిర్యాలగూడ ప్రతినిధి// నవంబర్ 7: ప్రజలపై భారాలు మోపుతున్న మోడి పాలనకు ప్రజలు రాజకీయకంగా చేతన్య వంతులై బుద్ధి చెప్పాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మార్కండేయ ఫంక్షన్ హాల్లో వేముల రామిరెడ్డి నగర్, ఎండి మహమూద్ ప్రాంగణంలో పట్టణ 13 వ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజా సంపదను కార్పొరేట్ వారికి అప్ప చెపుతూ మత రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. దేశంలో బిజెపి, ఆర్ఎస్ఎస్, ఆదాని అంబానీ, సర్కారు నడుస్తున్నదన్నారు. లక్షల కోట్ల రూపాయలు ప్రజలపై అప్పులుగా ఉంచారని విమర్శించారు. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ ప్రజల కోసం పనిచేస్తుందని గుర్తు చేశారు. ప్రపంచ ప్రజలందరూ కమ్యూనిస్టు పాలనకు మద్దతు తెలుపుతున్నారని అందులో భాగంగా ఇటీవల కొన్ని దేశంలో జరిగిన ఎన్నికల్లో రుజువు అయిందన్నారు. మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను అణిచివేసే దమ్ము, ధైర్యం కేవలం కమ్యూనిస్టు పార్టీకే ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలిచ్చి అధికార%శీ% లోకి వచ్చిందని ఇప్పుడు ఆ హామీలను విస్మరిస్తుందని విమర్శించారు. అధికారంలోకి వచ్చి 11 మాసాలు అవుతున్న హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అమలు అవుతున్న సంక్షేమ పథకాలలో లోపాలను అరికట్టాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. మోసి ప్రక్షాళన పేరిట పేదల ఇళ్లను తొలగిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ తప్పులను కప్పి పుచ్చుకునేందుకు రాజకీయ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ప్రజల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు కార్యకర్తలుగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ సమస్యలను గుర్తించి వాటి పరిష్కార కోసం ఉద్యమాలు చేయాలని కోరారు. గ్రామ వార్డు స్థాయిలో పార్టీ బలోపేత%శీ% కు పాటుపడాలన్నారు. లోపాలను అధిగమించి పార్టీ నిర్మాణాన్ని ప్రతిష్ట చేయాలన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలకు కార్యకర్తల సిద్ధం కావాలన్నారు. సీనియర్ నాయకులు భవాండ్ల పాండు, అరుణ అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు విరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, ఆయూబ్, ఎండి అంజాద్ తిరుపతి రామ్మూర్తి, పరుశురాములు, వరలక్ష్మి, సీతారాములు, సీనియర్ నాయకులు గాదె పద్మ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు ఇచ్చిన వాగ్దానాల అమలు చేసే వరకు మా పోరాటం ఆపం

- రమావత్ శ్రీరాం నాయక్,తెలంగాణ గిరిజన సంఘం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిలుపు



మిర్యాలగూడ ప్రతినిధి// నవంబర్ 7 - మిర్యాలగూడ పట్టణంలో గురువారం రోజు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం ఐక్యంగా పోరాడుదామని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్ పిలుపునిచ్చారు. మిర్యాలగూడ పట్టణంలోని అమరవీరుల భవనంలో గిరిజన సంఘం సీనియర్ నాయకులు సభావట్ పాపా నాయక్ అధ్యక్షతన జరిగిన నల్గొండ జిల్లా గిరిజన సంఘం జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మనాయక్, ఆర్ శ్రీరాం నాయక్ లు హాజరయ్యారు. అనంతరం ఆర్ శ్రీరాం నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో గిరిజనులకు అనేక హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. కులగణన, సామాజిక న్యాయం పేరుతో హడావిడి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు గిరిజన శాఖ మంత్రిని కూడా నియమించక పోవడం సామాజిక న్యాయమా అని ప్రశ్నించారు. తక్షణం గిరిజన శాఖ మంత్రిని నియమించి చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలు గిరిజనుల పాలిట శాపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ సంరక్షణ నియమాల పేరుతో కోట్లాదిమంది గిరిజనులను అడవుల నుండి వెళ్లగొట్టి అంబానీ ఆదానీలకు అటవీ సంపదను కట్టబెట్టేందుకు 2023 లో అటవీ సంరక్షణ నియమాల చట్టాన్ని తీసుకొచ్చారని అన్నారు. రాజ్యాంగంలో గిరిజనులకు కల్పించిన హక్కులను కాలరాసేందుకు కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలపై మనువాద సంస్కృతిని బలవంతంగా రుద్ది గిరిజనుల ఉనికిని ప్రమాదంలో పడేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు ఎల్.ఎర్ర నాయక్, బి.నాగేశ్వరరావు, ఎం.రవి నాయక్, డి .శ్రీను నాయక్, సూర్యాపేట జిల్లా నాయకులు భూక్యా పాండు నాయక్, ఎం బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీ ఎన్నిక జిల్లా అధ్యక్షులుగా బాణోత్ నాగేశ్వర్ రావు, జిల్లా కార్యద్శిగా లావుడియా ఎర్రనాయక్, గౌరవ అధ్యక్షులుగా సభావత్ పాపా నాయక్, ఉపాధ్యక్షులుగా ఎం రవి నాయక్, ధీరావత్ శ్రీను నాయక్, రమావత్ హనుమంతు నాయక్. సహాయ కార్యదర్శిలుగా మాలోత్ వినోద్ నాయక్, దేశ్ రామ్ నాయక్, జాటోత్ రవి నాయక్ తో పాటు మొత్త 19 మందితో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# సింగీతం గ్రామంలో కుల గణన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు అధికారులు



అందోల్ ప్రతినిధి రాజు నవంబర్ 7 సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలం సింగితం గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాది, రాజకీయ, కుల గణన, కార్యక్రమాన్ని సింగితం గ్రామంలో నీ 1 వార్డు లో ప్రారంభించారు, కుల గణనకు సంబంధించిన స్టిక్కర్లను అతికించడం జరిగింది.

ఈ కార్యక్రమం రాయికోడ్ మండల వ్యవసాయ శాఖ అధికారి సారిక మేడం, రాయికోడ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్ ,పంచాయతీ కార్యదర్శి అనిల్,కాంగ్రెస్ నాయకులు వీరేశం, రఫిక్, మొగులయ్య, పెంటయ్య, శ్రీనివాస్, మోహన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794